నందన-ఫాల్గునము - చింతామణి. సంపుటము-2
సంచిక-9

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨.] రాజమహేంద్రవరము: నందనసంవత్సర ఫాల్గుణమాసము. [సంచిక ౯.

చింతామణి బహుమానములు.

తెలుఁగుభాష నభివృద్ధి జేయుటకును తద్గ్రంథకర్తలకు ప్రోత్సాహము కలిగించుటకును 'చింతామణి బహుమానము'లని రెంటిని ద్రవ్యరూపమున నేర్పరచినారము. అందు మొదటి బహుమానమును బడసినవారికి నెబ్బదియైదురూప్యంబులును రెండవ బహుమానమున నేఁబది రూప్యంబులు నియ్యఁబడును. ఈ బహుమానంబుల నందఁ బ్రయత్నించువారు క్రింది నిబంధనల కొడఁబడి యొక 'వచన ప్రబంధము'ను వ్రాసి యంపవలెను.

1. ప్రబంధము (Novelette) ముద్రితమైనప్పుడు చింతామణి పుటలవంటి 50 పుటలకు తక్కువ కాకుండవలెను.

2. ప్రబంధమును వ్రాయునప్పుడు స్ఫుటముగ విడియక్షరములతో కాకితమున కొకప్రక్కను మాత్రమే వ్రాసియంపవలెను. గ్రంథముయొక్క మూలకథ హృదయరంజకముగను స్వభావవిరుద్ధముగాకయు సులభశైలిగ నుండవలెను.

3. ఆ గ్రంథము చింతామణి పత్రికాధిపతిగారికి జూలై నెల 1వ తేదిలోపుగఁ జేరవలయును.

4. గ్రంథముల నంపువారు తమతమ నామంబులను గ్రంథముపయిని వ్రాయక యేదియో యొకగురుతు నాగ్రంథముయొక్క మొదటిపుటపయి నుంచి, దానిని తెలియఁజేయుటకుఁగాను వేఱొకయుత్తరమును వ్రాసి, అందు తమనామంబులను పయి నిబంధనల కొడఁబడుదు మని దాము పంపిన గ్రంథనామమును దమచిరునామాయును వ్రాసి యంపవలెను.

5. అట్లుపంపఁబడిన పుస్తకముల పరిశీలనార్థమయి మహారాజశ్రీ నావిలాల వాసుదేవశాస్త్రిగారును కందుకూరి వీరేశలింగముగారును చింతామణిపత్రికాధిపతులును మధ్యవర్తులుగా నేర్పడి, హృద్యంబులగువానిని రెంటినిగొని తత్ఫలితమును సాధ్యమయినంతత్వరలో జూలయి నెల చింతామణిపత్రికలో ప్రచురింతురు.

6. బహుమానము లియ్యఁబడిన గ్రంథములు చింతామణి పత్రికయందు ప్రకటింపఁబడుచుండును. ఆపత్రికయందవి పూర్ణముగాఁ బ్రకటింపఁబడినతరువాత నేకాని యంతకు లోపుగా గ్రంథకర్తలు వానిని ప్రత్యేకముగా ప్రకటించుకొనఁ గూడదు. బహుమానములు పడయని గ్రంథములు మరల వానికర్తల కంపఁబడును.

నీతికథలు.



పులియు నక్కయు.

విలువిద్యయందు మిక్కిలి నేర్పరియైన వేటకాఁడొకఁ డరణ్యమునందుఁ బ్రవేశించి బాణములు పఱపి వేటాడ మొదలుపెట్టఁగా మృగములన్నియు భయపడి నానాముఖముల పరుగెత్తఁ జొచ్చెను. అప్పుడొక్క పెద్దపులి వానిముందు నిలిచి భయపడి పాఱిపోవలదనిమృగములకు ధైర్యముచెప్పి, అన్యసాహాయ్యమక్కఱలేక తానే యావేఁటకాని నెదిరించి పాఱఁదోలి మృగములను రక్షించెదనని వానికభయహస్తమిచ్చెను. ఈమాటలు పులిపలుకుచుండఁగానే యింతలో వేటకాఁడు చెట్టుమీఁదినుండి గుఱిచూచి పులియొక్క వీపున నాటునట్లుగా నొకవాఁడిబాణమును విడిచెను. ఆబాణము వెన్నున నాటినతోడనే పులివేదనకు సహింపలేక నోరుతెఱచి పండ్లుపయికిఁబెట్టి మూలుఁగసాగెను. అప్పుడొక్కనక్క ముందుకువచ్చి వ్యాఘ్రమును జూచి "వేటకానిని శిక్షించి మృగములను రక్షింప దీక్షవహించిన దేవరవారి నిట్లు నొప్పించిన వీరుఁడెవ్వఁడు?" అని ప్రశ్న చేసెను. "నేను భ్రాంతిపడినాను. మృత్యుదేవతవలెఁ జెట్టుమీఁదఁ గూరుచుండి బాణములు విడుచుచున్న యావేట కాఁడు నేననుకొన్నట్లు సామాన్యశత్రువు కాఁడు." అని పులియుత్తరమిచ్చెను.

సీ॥ కండబల మెంతయున్నను గండడంచు
బుద్ధిబల మెక్కుడుగఁ గల్గుపురుషవరుఁడు;

దాదాభాయి నౌరోజీ యమ్. పి. (౩౫౦-పుట శేషము.)

ఇంగ్లాండులో స్వదేశవర్తకశాల నేర్పరుచుటకు కామా కుటుంబమువారు ప్రథమములో నాలోచించినప్పుడు నౌరోజీగారి కడవరకు వర్తకమం దెంతమాత్ర మనుభవము లేకపోయినను, తానొక భాగస్థుండుగా నుండుట కియ్యకొనెను. అట్లు చేయుటలో నింగ్లాండునకును ఇండియాకునుగల పరస్పరమైత్రి వృద్ధిపొందుచుట యును, ఇంగ్లాండునకుంబోయి విద్య నేర్చుకొను స్వదేశపు విద్యార్థులకు గృహములు మొదలగునవి నిర్మించుటయు నాయనకు ముఖ్యోద్దేశములయి యున్నవి. హిందూస్థానము హిందువులకొఱకే యని పూర్వమందును నేటివరకును గూడ నాయన యభిప్రాయము. అట్లు కానియెడల గణితశాస్త్రమును వదలి వర్తకములోం బ్రవేశించు టెట్లు? ఆయన మొట్టమొదట 1855వ సంవత్సరములో ఇంగ్లాండునకుంబోయి యిరువది సంవత్సరములు కాపురము చేసెను.

దాదాభాయి నౌరోజీగారు మొదటిసారి 1855 వ సంవత్సరములో నింగ్లాండునకుంబోయి అక్కడ నిరువది సంవత్సరములు నివసించెను. మధ్యకాలములో నావశ్యకమయినప్పుడు స్వదేశమునకువచ్చి తిరిగి సీమకుం బోవుచుండెను. ఈయన ఇంగ్లాండులోనున్న కాలములో హిందూదేశపు రాజకార్య వ్యవహారముల యందు నాంగ్లేయులలో కొందరికభిరుచి పుట్టించి ఇండియాదేశపు వ్యవహారములను గురించి వ్రాయంబడు పత్రికలు మొదలగువానిని జరుపునట్లు చేయుచుండెను. ఈ ప్రకార మనేక సంవత్సరములు వ్యయప్రయాసములతోం బనిచేసెను. బొంబాయి మొదలగు పట్టణములలోని తనస్నేహితులను వారి పిల్లలను సీమకు విద్యాభ్యాసము కొఱకు పంపునట్లుచేసి వారియోగక్షేమమును తానారయుచుండెను. ఆయనకృషి వలన ననేకు లిప్పుడు వాణిజ్యముకొఱకుం గాని విద్యకొఱకుం గాని దేశాటనము నిమిత్తముగాని సీమకు నేటేటం బోవుచున్నారు. సీమకుంబోయిన స్వదేశస్థులందరును నౌరోజీగారు రక్షకుడై చేయు సహాయము మొదలగువాని నెన్నటికిని మరచిపోరు. వర్తకములో నౌరోజీగారు మిగుల తిన్ననివారనియు, న్యాయప్రవర్తన గలవారనియును ఆయన నెరిగినవారందఱును మిగులగొనియాడుదురు. ఆయనస్నేహితుండగు వర్తకుండొకప్పుడు చిక్కులలోపడియుండ, మిత్రుని రక్షింపంబోయి మూడులక్షల రూపాయలు నష్టపోయెను. తరువాత బొంబాయిలోం గలిగిన నష్టములవలన నౌరోజీగారి సొంతవ్యాపారమంతయుం జెడిపోయెను. కాని ఆయనయొక్క శ్లాఘనీయమైన నడతనుబట్టి స్నేహితులందరును త్వరలో నాచిక్కులనుండి వదల్చి తిరిగి వ్యాపారములోం బ్రవేశించుటకు ననేకులు ద్రవ్యసహాయము చేసిరి. ఆకాలమం దనేకులాయనకు మిగుల సహాయభూతులయిరి. ఇంగ్లాండులోని నౌరోజీ కంపెనీవారి వర్తకాధిక్యమును

గూర్చి సౌరాష్ట్రసాపూర్జీ బెంగాలీ సి. ఐ. ఇ. గారు నూతనముగాఁ బ్రచురించిన గ్రంథములో నొకసంగతిని వ్రాసియున్నారు. నౌరోజీ కంపెనీవారు ఇండియాదేశపు బ్యాంకులలోనున్న కొన్నిదస్తావేజులకు సొమ్మిచ్చుటకు సిద్ధపడినను, అందులకు వారియ్యకొననందున నౌరోజీగారు టయిమ్సు వార్తాపత్రికలో దానిఁగూర్చి మిగుల బలముగా వ్రాసెను. అది ఇంగ్లాండు బ్యాంకు గవర్నరుగారుచూచి దాదాభాయి నౌరోజీగారి ధైర్యమునకును న్యాయవాదమునకును మిగులశ్లాఘించిరి. ఇంగ్లాండులోనున్న కాలములో నౌరోజీగారు లివర్ పూల్ విద్యావిషయసంఘములోనువిద్వాంసుల సంఘములోనులివర్ పూలులో స్థాపింపఁబడినపుస్తకములు వర్తమాన పత్రికలు మొదలగునవి తెప్పించుకొని చదివెడుసంఘములోను సాంఘికుఁడుగానుండెను. ఇదిగాక మంచెస్టర్ మాదిరియెగుమతిచేయు సంఘములోను లండనులోనిదొరతనమువారి సంఘములోను, గ్రేట్ బ్రిటను ఐర్లండు దేశములలోనిదొరతనమువారి ఆసియాఖండపు సంఘములోను శాస్త్రవిషయ సంఘములోను దేశీయ మహాసంఘములోను కూడ మెంబరుగానుండెను. లండనుపట్టణమందలి దేశీయసభకు నధ్యక్షుఁడుగాను, తూర్పు ఇండియా సంఘమునకు గౌరవ కార్యదర్శిగానుకూడ నుండెను. లండన్ సర్వకలాపాఠశాలలో నొకసాంఘికుఁడుగానుగుజరాతీభాషలో పండితుఁడుగాను నౌరోజీగారు నియమింపఁబడి మహారాజ్ఞీగారిఖీమాకంపెనికి నధికారిగానుండి 1862 వ సంవత్సరములో జరగిన సర్వవస్తుప్రదర్శన సంఘమున కుత్తరవాదిగానుండెను. తాపీపనియందుకూడ ఆయన మిగులనేర్పరి. లార్డుడల్ హౌసీ ప్రభువుగారిపేరట కట్టఁబడిన మందిరమునకుస్థాపకుఁడును కార్యదర్శిగానుండి కొన్నిదినములు దానికి నధికారిగాకూడనుండెను. ఇండియావిషయమయి చందాద్రవ్యము నేర్పరచినప్పుడు మార్కెవడ్ హౌసులో నౌరోజీగారుపన్యసించిరి. 1859 సంవత్సరములో ఇండియాదేశపు దొరతన కార్యదర్శిగా రయిన స్టాన్లీప్రభువుగారితో సివిల్ సర్వీసు నిబంధనలనుగూర్చి యుత్తరప్రత్యుత్తరములు జరిగించిరి. నిబంధనలనుమార్చునప్పుడికముందు బహిరంగముగాఁ బ్రచురించెదమని నౌరోజీగారికి జవాబుపంపిరి. 1860 వ సంవత్సరములో మంచెస్టరులో జరిగిన మాదిరియెగుమతీ విషయమయిన సభలో నౌరోజీగారుచేసిన యుపన్యాసమునుగూర్చి ఆకాలపు వార్తాపత్రికలన్నియు మిక్కిలి కొనియాడెను. 1861 వ సంవత్సరములో పారసీల యాచారములను గూర్చియు మతమునుగురించియు సభలలో నుపన్యాసములఁ జదివెను. ఆసంవత్సరమునందే స్వదేశ వైద్యోద్యోగములకుఁ దగిన పరీక్షలకు డాక్టరు మంచర్జీ ఖైరామ్‌జీ కోలాగారిని రానియ్యనందున ఇంగ్లాండులోని పారసీల నందరిని సహాయ

పరచుకొని దాదాభాయిగారు కోలాగారి పక్షమున విశేషముగాఁ బనిచేసిరి. డాక్టరు మంచర్జీగారిప్పు డున్నత స్థానమునందున్నవారు. 1865 వ సంవత్సరమునందు సివిల్ సర్వీసు పరీక్షలను గూర్చిన నిబంధనలవిషయమయి లండను స్వదేశ సంఘమున కుపన్యసించెను. ఆయనచేసిన ప్రయత్నములవలనను, సంఘమువారు ఇండియాదేశపు రాజ్యపరిపాలనా కార్యదర్శిగారికిఁబంపిన అర్జీలవలనను సంస్కృతము, అరేబిక్ భాషలలో సివిల్ సర్వీసుపరీక్షకు రావలసిన మార్కులు పూర్వము వలెనే యుంచుటకును, తగ్గించుమని చేసిన యుత్తరువును రద్దుపరుచుటకును దొరతనమువారు సెలవొసగిరి. 1866 వ సంవత్సరమునందు పేర్వేరు జాతుల నరులను గురించిన శాస్త్రవిచారణ సంఘమునకు (Ethmological Society) సభ్యులగు క్రాఫర్డుదొరవారు ఆసియాఖండవాసులను గురించి చెప్పిన యంశములను ఖండించి వారినడత నిర్దోషమయినదని నిరూపించుటకు యూరోపు ఆసియాఖండవాసస్థులను గురించి యొకయుపన్యాసము చేసెను. తూర్పు ఇండియాసంఘమునందు పలు విధములయిన సంగతులనుగూర్చి యుపన్యాసములఁజదివెను. నౌరోజీగారు 1867 వ సంవత్సరమునందు ఇండియాదేశమునకు ఇంగ్లాండుదేశము చేయవలసిన విధులను గూర్చియు మైసూరుదేశమునుగూర్చియు, ఇండియాసివిల్ సర్వీసునకు స్వదేశస్థులను చేర్చుకొనవలసిన విషయములను గూర్చియు, అబ్బిసీనియా యుద్ధముకొరకుఁ జేయఁబడిన వ్యయములను గూర్చియు నుపన్యాసములు చదివిరి. 1868 వ సంవత్సరమునందు ఇంగ్లాండులో నివసించియున్న బొంబయి దేశస్థుల తరఫున నౌరోజీగారు మహజరు వ్రాసిరి. మిస్ కార్పెంటరుగారు నిర్దేశించినట్లు బాలికలకొరకు నార్మల్ స్కూళ్ళను స్థాపించుటకై సర్ స్టాఫర్డు నార్త్‌కోటు దొరవారితో నుత్తరప్రత్యుత్తరములు జరిపి, ఇండియాదేశపు దొరతనోద్యోగులకు స్వదేశస్థుల నియమించు విషయమయి యుపన్యసించి, బ్రిటిషు రాజ్యసభలో నేతద్విషయమయి నార్త్‌కోటుదొరవారు చేసిన యుపన్యాసమునకుఁ బ్రత్యుత్తరము చెప్పెను.

ఇండియాదేశపు రాజప్రతినిధిగారి బిల్లులో స్వదేశ రాజకీయోద్యోగములను గూర్చి చేయఁబడిన నిబంధన విషయమయి నార్త్‌కోటుగారితో నుత్తరప్రత్యుత్తరములు జరిగించి, మైసూరుదేశమునుగురించి లార్డువిళియంహేగారు వ్రాసిన సంగతులకు ప్రత్యుత్తరమొసగి స్వదేశసంఘములు చేయవలసినపనులను గూర్చియు ఇండియాదేశమునందలి నీటిపారుదల విషయమయిన పనులను గురించియు నుపన్యసించెను. 1866 వ సంవత్సరము మొదలుకొని తూర్పు ఇండియా సంఘమునందు మిగుల

శ్లాఘనీయమయిన పనులనుగూర్చి స్వదేశస్థుల స్వాతంత్ర్యములనుగూర్చి విశేషముగా పనిచేసెను. 1869 వ సంవత్సరమునందు నౌరోజీగారు బొంబాయినగరమునకు వచ్చినప్పుడు స్వదేశస్థులందఱును ఆయననుగూర్చి ప్రసంగించి కొంతధనమును ఒక పటమును ఆయనకు బహుమతియిచ్చిరి. ఆద్రవ్యమంతయు స్వదేశలాభమునకుఁ దగిన కార్యములకొఱకు నౌరోజీగారు వ్యయపరచిరి. ఇండియాదేశపు పేదరికమునుగూర్చియు, దానిని మాన్పుటకుఁ దగినయుపాయములనుగూర్చియు నౌరోజీగారు చక్కఁగనుపన్యసించుచు నేటివరకును ఆవిషయమునుగూర్చియే మిగులపాటు పడుచున్నారు. ఆయనవ్రాసిన యుపన్యాసములు చదివినవారికి నేతద్విషయమయి నౌరోజీగారు చేసిన కృషియంతయు విశదపడఁగలదు. ఇటీవల ఈ సంగతినిగూర్చి ఇండియాదేశపు కార్యస్థానముతో నుత్తరప్రత్యుత్తరములు జరిపెను. ఇంగ్లాండులోఁ గూడ నీవిషయమయి యభిరుచి ప్రవర్తించెను. 1869 వ సంవత్సరములో తూర్పు ఇండియా సంఘమునందు గుజరాతీ భాషలో మూడు ఉపన్యాసములును, ఆంగ్లేయ భాషయందొక యుపన్యాసమును నౌరోజీగారు చదివిరి. బొంబాయినగరమందు కూడ నొకయుపన్యాసమును చేసిరి. గాండాల్ ఠాకూరు సాహేబుగారు చేసిన సభలో ఇండియాదేశపు స్థితిఁగూర్చి గుజరాతీభాషలో నొకయుపన్యాసముఁ జేసిరి. ఇండియాదేశపు గవర్నర్ జనరల్ గారు చేసినబిల్లులో వ్రాయఁబడిన స్వదేశోద్యోగములను గురించిన యేర్పాటు విషయమయి ఒక యుపన్యాసమును వ్రాసి బొంబై నగరమునుండి తూర్పు ఇండియాసంఘమునకుఁ బంపెను. 1869 వ సంవత్సరమునందు నిర్మింపఁబడిన బొంబాయి రాజధాని యందలి మునిసిపవిషయమయిన చట్టమును గూర్చి ఉపన్యాసములు మొదలగునవిచేసి ఇండియాదేశపు రాజప్రతినిధిగారిచే సదరు చట్టమును రద్దుపరిపించెను. 1870వ సంవత్సరములో ఇండియాదేశమునకుఁ గల లోపములను గూర్చియు, 1871 సంవత్సరములో ఇండియాదేశపు వర్తకమునుగూర్చియు, ద్రవ్యపరిపాలనను గూర్చియు ఉపన్యసించెను. 1872 సంవత్సరములో నౌరోజీగారు బొంబాయినగరమందున్నప్పుడు నగరపారిశుధ్యశాసనములను గూర్చిన మార్పుల విషయమయి మిగులఁ బనిచేసెను. ఆసంవత్సర మేర్పరుపఁబడిన సంఘమునందు నౌరోజీగారు సాక్ష్యమిచ్చిరి. 1874వ సంవత్సరములో బరోడా దేశపు గైకవారుగారివలన మిగుల ప్రార్థింపఁబడి ఆయనకు దివానుగా నుండుటకు సమ్మతించెను. [సశేషము.]

36

ఆచంట-సుందరరామయ్య.

ప్రభావతీప్రద్యుమ్నము, చతుర్థాశ్వాసము. (౩౫౮-పుట శేషము.)

శా॥ ఆహా యిప్పటికిట్లు సన్నడలఁ జేసెఁగా కంతఃపురంబు ల్పదు
ర్గ్రాహంబుల్ వెలివారికెట్లు చొరశక్యం బైనఁ గాసీకదుక్
మాహాత్మ్యంబున మేటివంటి వతనిన్ దౌవారికాత్యుగ్ర స
న్నాహం బెక్కడఁ జెందు రావలసిన న్రాఁడే యొక్కటిన్ యుక్. ౧౪౬.

క॥ వస్తు నవశ్యము నేఁడని। చిత్తము తమి రేఁచియంతఁ జింతయొక దెసై
హత్తిం నది వృథపుచ్చునెఁ। బుత్తురు మగవారిమాట పోసఁగదునమ్మా. ౧౪౭.

క॥ అనఘాత్మకుఁ డతఁడాతని। నన నేమున్నది మదీయమైన యదృష్టం
బును దూఱుటగా కెట్టిది। యొనర్చునన్నదియె చంద్రికోగ్రదవాగ్నిన్. ౧౪౮.

వ॥ అని చంద్రు నుద్దేశించి. ౧౪౯.

క॥ నీశైత్యము నమ్మితి నా। శ్యాకరా హిమధామఁడవు సుధాంశుఁ డనంగా
నో శశధర యేలాగ్నిత। కోశాతకివయ్యె చేమిఁగూడెను దీనన్. ౧౫౦.

క॥ చలువయొనరించి నంతియు। ఫలమున్నత విడువు మిదియ పదివేలింకన్
జలిపందిలి పెట్టుటకద। వలఁబో మొత్తమియె మాకు వనజారాతీ. ౧౫౧.

సీ॥ శ్యామకంఠ లలాటసామీప్య పరితప్యమానంబులుగఁ గళల్ మాన్పిమాన్పి
సంధూదకాంత స్సమింధన బడబాన లోగ్రకీలల సైగనూనియూని
ప్రత్యమావాస్య సంభవదర్కసంయోగ కలితాధికోష్ణముఁ గ్రాఁగి క్రాఁగి
విప్రయోగోష్ణ పాంథప్రాణ పరిపాన ఘూమజంబగు కాఁక పొందిపొంది
కాలకూటాహ్వాయ ఘాతిపాలుపట్టి। పుచ్చుకొను దాహకత్వంబు ప్రోచిప్రోచి
యింత వేఁడిమి సాధించితే మొచంద్ర। నన్ను నేఁచుటకే ప్రయత్నంబుతోడ. ౧౫౨.

చ॥ ప్రథమకళ త్నెలన్నెల నుపాయమున మిమ్ముచు వహ్నిసూర్యులన్
బృథుతరమైన మైత్రిఁ గడుఁ బ్రీతులఁ జేయుట యీదృశోష్ణిమ
ప్రథమ ఫలీభవద్విరహిబాధకె కావలయు న్శశాంక యీ
పృథివి నధర్మి కెవ్వఁ డగపీడయె యుత్తమలాభ మెప్పుడున్. ౧౫౩.

చ॥ చలువగు ఘాంతిమూలము నిశాకర యింకొకటున్న చూడఁ గే
వలము నుపేంద్రుపం బ్రకృతివాఁడవ యట్లనినం జకోరముల్
వెలయఁగఁ జంక నీయుపుకు వెన్నెల జుట్టుము దానఁ బేసి కాఁ
కలవడ శైత్యము ల్లగినట్టిది నిప్పులమేఁతకోర్చునే. ౧౫౪.

మ॥ ఇటుగా కొక్కొక కాలదోషమున నానేమో విపర్యాసమ
న్నిటియందు న్గలయానిలుండు నిదిగో నాస్మేనికిం జాల ను

త్కటతాపం బొనరించఁ జొచ్చె నిదియుం ద్వచ్చంద్రికాజాల సం
ఘటనాదౌష్ట్యము రాజధర్మ మనుచుం గ్రౌర్యంబుఁ దాఁబూనెనో. ౧౫౫.

వ॥ అని దక్షిణానిలు నుద్దేశించి. ౧౫౬.

క॥ తలఁప జగత్ప్రాణుఁడవై। వెలసిన నీవిట్లు నన్ను వేచుట తగునే
యిలవెలుఁగు చేమచేసిన। మలయానిలరొద్దికాపు మదిఁజింతింపన్. ౧౫౭.

వ॥ అని యతని వేడిమి మాన్పుటకై యనేకప్రకారంబులం దూఱియుం బ్రార్థించియు
గుణంబుగానక విసివి యిట్లనియె. ౧౫౮.

సీ॥ అంతకాశా సమాయాతత్వమరసినఁ జలువకు నీకును జాలదవ్వు
రౌద్రమూర్తిత్వ వార్తలువిచారించినఁ జలువకునీకును జాలదవ్వు
దహనసారథ్య తత్పరత భావించినఁ జలువకునీకును జాలదవ్వు
శ్రీఖండకమధరోచ్ఛిష్టత యెంచినఁ జలువకునీకును జాలదవ్వు
పలుకు లేటికి నీయందు మలయపవన। చలువగలదనునట్టి సంశయము దగదు
వసుధ నెందైనఁ జండాలవాటిలోన। బ్రాహ్మణగృహంబు వెదకుట భ్రాంతిగాదె.

ఉ॥ దక్షిణగంధవాహ నినుఁ దన్మలయద్రుమ రూఢగూఢపా
దృక్షణ నింతకెంతయు నపాయముపొందదె పొందకుండఁగా
నిక్షుశరాసనుండు విరహిశ్వసితోపచయ క్రియన్నిను
క్షతయుఁ జేసెఁగావలయుఁ గాక తదున్నతి నున్నమెక్కఁగన్. ౧౬౦.

వ॥ అని మలయసమీరు నుపాలంభించి. ౧౬౧.

శా॥ పాథోరాశిగభీరు సద్వితరణప్రాగల్భ్య మందారు భూ
నాథాస్థానవిధేయవర్తను నసైనఃపద్ధతివర్తనున్
యాథాతథ్యరథప్రయోగ వివిధోపాయార్జిత ద్రవ్యణదో
న్నాథఖ్యాత సునీతికౌశలు నసన్మార్గ చ్ఛిదాపేశలున్. ౧౬౨.

క॥ వ్యాచక్షాణ సుధీజన। వైచక్షణ్యోదయాభివర్ధన వైద
గ్ధీచుంచుర నిజకృత మై। త్రీమంచు విశృంఖలాష్ట దిక్పరకీర్తిన్. ౧౬౩.

మాలిని॥ అమలయప్రియసూనున్ యామినీశోపమానున్
గమలభవమనీషున్ గణ్యవాక్ప్రౌఢిశేషున్
శమదమగుణనిష్ఠున్ శాస్త్రచింతాగరిష్ఠున్
బ్రమథపతిసుభక్తున్ బ్రహ్మవిద్యానురక్తున్. ౧౬౪.

గద్య॥ ఇది నిఖిల సూరిలోకాంగీకార తరంగిత కవిత్వవైభవ పింగళి యమరనార్య
తనూభవ సౌజన్యగేయ సూరయనామధేయ ప్రణీతంబయిన ప్రభావతీ
ప్రద్యుమ్నంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

ప్రభావతీ ప్రద్యుమ్నము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీసఫల తులసీసత్కుసు।మాలా ఫుల్లజ్జాతివిచికిల ప్రముఖద్ర
వ్యాసఫల్గుకృతేశ్వరపూ।జా సఫలోద్గణ్య సమరసచివవరేణ్యా. ౧.

వ॥ మన్మథు నుద్దేశించి యాకన్యకాతిలకంబు. ౨.

ఉ॥ భూనుతలీల రుక్మిణికిఁ బుట్టి మనోభవ మత్ప్రియత్వముం
బూనినవాఁడ వీవయఁట పూర్వపు నీ యతనుత్వధర్మము
న్మానక యేచుచున్న నదిమామక భాగ్యమునిస్సెటాడఁబోఁ
గా నెటువచ్చునో తడవఁగా వెఱతుం గరముల్మ్రొగిడ్చెదం. ౩.

వ॥ అని పలుకుచున్నప్పు డంతకంతకుం జెల్లుచున్న యాయుల్లకభారంబునం జెల్లగిల్లు
నల్లంబుతాల్మి నిల్వరింపంజాలక యబ్బాలాలలామంబు. ౪.

సీ॥ నాఁడె చనకుండ శేషుఁబ్రాణములు నిలిపి। యంతభారపడివచ్చి నేఁడాత్మపతు
సూర్వరానినాతమికినట్లొనరఁబలికి। బ్రియుఁడుతుదనిట్లువిడిచెనన్నియనువృథగ.

మ॥ అనుచుం దెప్పలు తేలనై చుచు విశువ్యత్కంఠయై రుక్మిణీ
తనయామీఁదటనైన నీవపతివై తద్ధర్మమే దేర్పుమీ
యను పల్కుంచుక నాలుకం దడపుచుం బ్రాణార్తిదీపింపఁ జ
య్యనఁ బూఁబాన్పున వ్రాలఁబోవుటయు మీనాంకుండు చిత్రంబుగన్. ౬.

వ॥ సంభ్రమంబునఁ గర్ణోత్పలంబు వెలువడి నిజరూపంబుతోడ. ౭.

క॥ హాతాలిమి వదలెదు సు।మ్మేతెంచితి యన్నవాఁడ నిదెనీపతి న
న్నోతరుణి చూడుమని తా।నా తల్పమునందు నిలిచి యక్కునఁ జేర్చెన్. ౮.

మ॥ అతిశీఘ్రంబున నాలతాంగియుఁ దదీయాలింగన స్పర్శనా
మృతసేకంబున మూర్ఛదేఱు మనె యున్మీలన్మహానంద మా
ర్చిత యయ్యెం మగుడం బదంపడి మదిం జేష్టల్జనింపంగఁ దాఁ
బతిఁ గన్ దెప్పలువిచ్చిచూచి భయకంపస్వేద లజ్జాత్మయై. ౯.

క॥ చిరకాంక్షిత నిజపరిరం।భ రసస్థితిఁబొక్కుయున్న పతిచేతులు స
త్వరత విడిపించుకొని యెమో।వరిలోనికిఁ బాఱిపోయె వనజాక్షివడిన్. ౧౦.

వ॥ ప్రద్యుమ్నుండును శుచిముఖీ రాగవల్లరులం జూచి యిట్లనియె. ౧౧.

ఉ॥ సర్వయువాధికుండను యశంబెసఁగు న్ననుసేవికొన్న మ
త్పూర్వ సమస్తపుణ్యఫల భూమిక మీచెలి యీవిలఁబ మే

నోర్వమిఁజూచి కిట్లురుగు బొక్కునె తోడ్కొనిరండు పోయి గాం
ధర్వ వివాహలీలకు ముదమ్మున మీరలె పెండ్లిపెద్దలై. ౧౨.
వ॥ అనిన విని రాగవల్లరి సవ్రీడ నతనింజూచి. ౧౩.
చ॥ తనవిరహాసహిష్ణుత విధంబఖిలంబును నీవువింటి గా
యనయము నాదుకోఁగ నిపుడంచు మనంబున నెత్తికిగ్గునన్
మునుఁగుచుఁ గుందుచున్నదిదె ముద్దియ నీతమకంబెఱింగి ని
ల్వనితెఱఁగొక్కటిప్పుగఁ దలంచెదు నూ చతురుండవన్నిటన్. ౧౪.
వ॥ అనిపలుకునంత నతనికి శుచిముఖి యిట్లనియె. ౧౫.
గీ॥ నీవు సకలనాయికావిశేష స్వభావములు దెలిసినట్టి వాఁడవైన
నాకుఁదోఁచినంత యాకన్యచిత్తంబు విధమునీకు విన్నవింతువినుము. ౧౬.
ఉ॥ తాఁగదుమేరిరించెఁగద తద్గతినీవు నెఱుఁగ నీగ్గుణన్
లోఁగుమనింతయుండి యిఁకలోనుగఁజాలక పట్టఁబట్టఁగా
వేగుచుఁ గోరు నీబలిమి నీప్సితసిద్ధిగ నేఁపుగా నరా
డాఁగుట దీనిపేరు నిబిడంబిది బాలికకెల్ల నాత్మలోన్. ౧౭.
వ॥ కావున నప్పడుచు తప్పేమిగలిగిన నదియు నొక్క యనురాగవిలసనవిశేషంబ
కానెఱుంగుకొని యనుగ్రహంబు వదలక పరిగ్రహింతుగాని చేతొందుగఁ దలం
చెదునుమీ రేమువోయి యాముద్దియకు బుద్ధిచెప్పి యొత్తుకొనివచ్చెదమని రాగ
వల్లరియుం దానును దత్సమీపంబునం దెరవంటుగున నుండి తమపలుకు లాల
కించి వినుచున్న యన్నెలఁతపాలికిం బోయి యల్పస్వరంబున నిట్లనిరి. ౧౮.
సీ॥ తలిరుఁబోఁడి మంచివానవు గలిగి రిట్లరుగుదెంతురమ్మ యధిపుమనము
విరసమయ్యెనేని వెరవెద్దిమతిచక్కఁ జేయునీవ చింతచేసిచూడు. ౧౯.
వ॥ అనిన శుచిముఖికి రాగవల్లరి యిట్లనియె. ౨౦.
క॥ అప్పటికట్లరుదెంచుట తప్పనరాదంత మనము దండ నునికిఁదా
నప్పడుచుఁదనము మానక యిప్పుడఁతుక యెంతపెట్టిరో యిఁకఁజేయన్. ౨౧.
వ॥ అని ప్రభావతి నవలోకించి. ౨౨.
క॥ వరుఁడు సమాగమకాంక్షన్ త్వరితపడుచు నుండనిచటఁ దడయుటతగదో
వరవర్ణిని రారమ్మిక సరవిని దమియుండదెల్ల సమయములందున్. ౨౩.
వ॥ అని కేలుపట్టి తివియఁబోయి యాయజ్ఞావతిచేత విదల్పులంబడి నగుచు నిట్లనియె.
క॥ ఏలికిం జెనఁగిన నెవ్వారెఱుఁగరు నీకుగుట్టు వనితామణిరో
శ్యాలోఁకఁడ్ల జాడిన కూరుము లిపుడింత దాఁచుకొన్న నదఁగునే.

వ॥ అని పెండిలియు నతిప్రయత్నంబున. ౨౭.

సీ॥ విభుఁ డుదండనె యుండి వినుచున్నవాఁ డెంత గబ్బిచేయుదె లజ్జ క్రమ మెయనియు
నతఁడిది సరకుసేయమిగ భావించిన నపు డేమియగుకుఫీ వబలయనియు
రసికశేఖరుఁడు సర్వజ్ఞుఁడు ప్రియుఁడు నీకొలఁదిన నడుచు భీతిలకుమనియు
నతిగోప్య మీకుభావాప్తి దీనికి నింతతడయుటొప్పమి యొల్లుదలఁపవనియు
మఱియు నెన్నియొ బసిలిసి మాటలమరఁ। బ్రియము చెప్పియు నదరపై చియు హితాను
వృత్తి దెలిపియు నాకకొంత మెత్తఁబడఁగఁ। జేసి కేల్వట్టి తిగిచె నాచెలువఁగదల-

గీ॥ తిగిచిన రాక యీడిగిలంబడుచును లజ్జాలసత్వమున మల్లాక్షి యాంది
నిలునిలు మొకమాట గలదని నిలిపిపల్కుట కేమియును లేక గ్రుక్కిగ్రుక్కి-
యడుగడుగునకు నత్యంత నిర్బంధంబునలిపెడు నందాఁక నిలిచినిలిచి
తెరువున నర్గళాదికమేదిచేతికందినఁ బట్టువిడువక పెనఁగిపెనఁగి
యుండుబింబాస్య కడుఁశలయుంచెఁ జెలిని। విసివిపోదుగ దాయను పెఱపునాదవ
విధుని నూతన సంగమవేళఁ గరము। వక్రములు వో పడంతుల వర్తనములు. ౨౮.

క॥ ప్రకృతిజ్ఞయు హితనిర్వాహికయు నగుట నల్లనల్ల నేమఁగుఁగంబా
నకుఁ దిగిచినట్లు యుత్నాధికతం జెలితెచ్చె నాసతిం బతికడకుఁ. ౨౯.

వ॥ ఇట్లు తెచ్చి. ౩౦.

క॥ అనయము చేరికయగుతఱి। ననివార్యవ్రీడ భయభరాకులగతియై
తనవెనుక నాడుగనాడుగఁగ। వనితామణిఁ జేర్చితెర్చి వల్లభుఁ జేర్చెన్. ౩౧.

వ॥ ఇట్లు దగ్గఱఁ దెచ్చి యజ్జలజాక్షి యత్యూర్జిత సముజ్జిహాన దుర్జయలజ్జా సము
ద్వేగవేగయు నుద్దామ రోమహర్షణ స్వేదోద్భేదసాదిత ప్రకృతిమకరికాపత్త్రాంగ
రాగయుఁ బురస్థితిపరిత్యాగ యత్నసంక్షోభ సంచలీభవదుత్తరీయ పార్శ్వ
పునఃపునరాలక్ష్యమాణ వక్షోజ కుంభతట విజృంభణాభోగయు నగ్రదృష్టి ప్ర
సార పరిహారనియమ నియతకటాక్ష సంచార చారుకర్ణగోళ కూలంకష లోల
లోచన ద్రాఘిమ శ్లాఘనీయముఖ పరావృత్తిపౌనఃపున్య ధన్యాయితోభయో
పాంత భాగయు నైన యొలనాగం జూపుచు నాపురుషరత్నంబుం గటాక్షించి. ౩౨.

చ॥ పడఁతుల చర్యలిట్టివి నృపాలకుమారక నేఁటిదాఁక గు
ట్టడలఁగ నీడుకూటమి యుపేక్షఁ బడెంగలపాటు లెల్లఁ దాఁ
బడియుపు డిష్టమబ్బుతఱిఁ బాలుమఁదాలుచు నేర్చియుంటెనం
గొడుఁ గనుఁగొంటియుంచుఁ జెలి కేల్గదియించె రతీశుచేతితోన్. ౩౩.

క॥ ప్రమదంబున రాకొమరుఁడు। కమలాక్షిఁ బరిగ్రహించె గాంధర్వ వివా
హమునచే నయుంమహూర్త। స్సముహూర్తో స్తంచుఁ గొలన శుచిముఖినవ్వన్.

క॥ అపు డించుక తడ వన్యోన్య పాణిసంస్పర్శ సంభృతానంద స్తం
భ పరీతాత్మ తనుండిరి। ప్రపంచమంతయును మఱచి పరియున్సరియున్. ౩౫.

వ॥ తదనంతరంబ. ౩౬.

క॥ తనరేడు లజ్జాభయ వా।సన లుజ్జృంభమునఁ దనర సతి కనుఁగొని మె
ల్లన నిలుఁడని యానలిడెన్। జనిరాకొక్క సెపముఁ జెప్పి సకియలిరువురున్. ౩౭

వ॥ అప్పుడు ప్రద్యుమ్నుండు. ౩౮.

క॥ నిలువక యటుపోచున్నా। రలికుంతల చెలులసేల యానపాడిచె చేఁ
జెలికాఁడఁగానె యని పైఁబడి చెవిలోఁ జెక్కుచెక్కుఁ దార్కొనఁ బలికెన్.

వ॥ అప్పుడు. ౪౦.

చ॥ ఉవిద తనుక్తికంత చెవియొగ్గక పోఁజెనఁగన్విభుండు కె
ల్లడవిలిచి చుట్టు నించుకరొడన్ భుజముల్వలగొల్పి పొమ్మనన్
సువదన వెల్వడందిరుగ శ్రోణికుజస్తన వేణికాభర
శ్రవణకపోలముల్పతిని సారెకు సోఁకుచుఁ దెబ్బరింపులన్. ౪౧.

వ॥ అంత. ౪౨.

చ॥ నళినదళాక్షి సిగ్గరితనంబు గదాయని యింత చెల్లునే
యలయఁ జెనంగితంచు విభుఁడంగనహస్తము పట్టినిల్పి చె
క్కిలి మిగులం జెమర్పఁ బులకింపఁగ ఘర్మకణావళుల్నఖం
బులఁ గొనిపాఱమీటుచును బొల్పుగ మేనిమెఱంగరంబునన్. ౪౩.

సీ॥ మఱియుఁ గపోలమంబన సమీపతటయాస రిత్తమంతనము పారెకువచించి
యభిషిక్తదేవ్య నమాశ్రీనసంతెగ నెత్తి కొనగోళ్ళఁబలుమఱుఁ గురులుదువ్వి
చనుగుబ్బలంట ముప్పటపడి మాటికిఁ బయిఁటపై నెరసులు పాఱమీటి
గనయంబు ముట్టుటకును జేరకలుగ పేమాఱును మొలనూలి మణులుదుడిచి
జెదరుడిపి ప్రీడజాడ్యంబు వదలఁ జేసి। కాంతనాగిమెత్త మెత్తనఁగాఁగిలించి
నీవి తనయంతటనె జాఱనెయ్యమెఱిఁగి। పాణిఁ జెక్కిలినొక్కి చుంబనము చేసె.

వ॥ తదనంతరంబ ౪౫.

ఉ॥ శౌరిసుతుండు బాలికను శయ్యకుఁ జార్చి యదీర్ఘయత్నత
ద్వారణ సంప్రబుద్ధ రసతందరిలీపుగ మించుబాహ్య నా
నారత భోగలీలల మనంబునఁ దొక్కుచుఁ జొక్కఁజేసెఁబో
తారత మల్పమల్పముగఁ దన్మతి యోర్పుకొలందిఁ జేయుచున్. ౪౬.

గీ॥ సౌరభము చిక్కలోనికి జాఱెనాక। రాయిడికిఁగాక బహిరంగరాగ మెల్ల
నణఁగ నినుమడించుచు నంతరంగరాగ। మలరఁ జెలఁగిరి దంపతు లతుల రతుల.

వ॥ ఇవ్విధంబున. ౪౮.

చ॥ స్వకుతుకపూర్తిగాఁగ రతిసల్పి సుషుప్తివహించిరంత నా
యికయును నాయకుండుఁ దమయుద్ధతియంగములు న్విమిశ్రభా
వకలనఁ జిక్కుజీరువడవైచిన చంపకనీలకంజ మా
లికల తెఱంగునం బరగ లేఁజెమట ల్తనుగాలినాఱఁగన్. ౪౯.

వ॥ అంత. ౫౦.

క॥ అరుణాంశు పటలియనువా।సర రాజపురోధృత ధ్వజంబుకొనన్ వి
స్ఫురితమగు రత్నమోయన। సురపతిదిశయందు వేగుఁజుక్క వెలింగెన్. ౫౧.

చ॥ యదుకులచూళికాభరణ మంతట మేల్కని నిద్రచొక్కునన్
వదలిన కౌఁగిలి న్మెలపునన్ బిగియించుచుఁ జెక్కుచెక్కుటన్
గదియఁగనొత్తి యొత్తి తనకాంతను మేల్కొలిపెన్ మృగాక్షియున్
నిదురతొలంగి చూచుచునె నేత్రము లెప్పటిమూసె సిగ్గునన్. ౫౨.

సీ॥ అంతఁ గామిని కన్నులరవిచ్చి సురత సంక్షుభితవేషము పరిచూడకుండఁ
దనదు చెక్కిలి మొగంబున కడ్డముగఁ జేర్చి పొరిఁబొరి నదివాన పులకితముగఁ
గెంగేలనతని కౌఁగిలియాగి రొమ్ముగొంచుఁ జేలాంచలము పెఱచేతఁ దడవి
తెచ్చి పాలిండ్లమీఁదికిఁ దొనుపుచు నితంబావృత్తి యరసి రెండవ చెఱఁగు
కటితటం బెత్తి యొత్తి కిందటికిఁ జరపి। లోనుగా దాని మైయంచు లోనమరఁగఁ
బొక్కిలి గదించి పట్టి మాపున నరపరి। వదలు తురుము మూఁచుకొనుచు లేవఁగఁ గడఁగె.

క॥ ఈచాడ్పునఁ దానుప్రమై। లేచుచుఁ గడునింపుగులుకు లేమవిలాస
శ్రీచేఁ జిత్తము గరఁగఁగ। నాచెలువుఁడు మగుడఁ దిగిచి యక్కునఁ జేర్చెన్. ౫౪.

వ॥ తదనంతరంబ కార్యాంతరచింత చిత్తంబునం బొడమఁ దనవదనంబు ముదితచెవిం గదియించి యొయ్యన యిది మొదలుగ మాపులెల్ల నిచ్చటికి వచ్చెదఁగాని తేపులు తప్పకుండ మావిడిదినయుండకున్న రహస్యభంగంబు పుట్టిన మనమనోరథంబు విఘ్నాకులం బగుం గావున నిక్కడనుండి మదీయనివాసంబు దాఁక భూవివరంబు గల్పించుకొని పోయెదఁ దద్ద్వారం బెవ్వల కెఱుకపడకుండునట్లుగ సంవరణంబు గావింపుమని చెప్పి యప్పలుకులకు నాయజ్ఞాపతి యంగీకారసూచనంబుగాఁ దల యొగరపైవ నుక్తప్రకారంబున నిజనికేతనంబున కరిగెఁ బ్రభావతియుఁ దద్బిలంబు తగుతెఱంగున సంవృతంబు గావించె నంత. ౫౫.

మ॥ సమయాభిజ్ఞతఁ గుక్కుటంబు వివిధచ్ఛందస్క్రియామంత రం
తిమయామో భగవాన్కృషిః కుసుమధన్వే దేవతామానినీ
రమణాయాం వినియోగ యంచు నిదియారంభించెఁ గాఁబోలు నా
నమరెం దద్ధ్వనిమానినుల్ రతికిఁ దామైనాథులం జైకొనన్. ౫౬.

వ॥ మఱియు నాసమయంబున వాసరప్రత్యాసత్తి నిమిత్త విరహాశంకా సముత్కరిత సంతాపంబున లోపలిపట్టువదలి వెలికి నిర్గమించు నిఖిలకాముక ద్వంద్వ సముదయ హృదయంబుల చలువలం ద్రోవయడ్డగించి గద్దరికి యాక్రమించెనో యనఁ గఁ దనరారు మహారవకార్తికంబు అత్యంతశైత్యంబునం బ్రవర్తిల్లె నచిరభావి తైన భావజవశంవద స్త్రీపురుష పరస్పర పరిరంభవిశ్లేష ఖేదవేదనా ప్రాచుర్యంబు సూచించుభంగి నొండొంటి యంటువిడిచి విరుసెడలిన దళంబులలో నలివిరళంబగుచు మేలుకట్టు పువ్వుదండలుం దమ యంతర్గుణంబుల కొలఁది విశదంబుగాఁ దెలిపె నన్యోన్యసన్నిధిం జెన్నుమీఱు దంపతుల లింపుసొంపున శాదరింపం జెంపొందు సౌభాగ్యవైభవంబు నేఁటికిదియకదా యను హృదయౌత్సుక్య విలసన విశేషంబునం బోలెఁ దాంబూలంబుల చలితంబుగా రుచుల ప్రచురతం బచరించెఁ బ్రచురసురతంబులఁ జరించు నుద్దామ యౌవన మదమదనమత్త మత్తకాశినీమణుల మణితరణితంబుల జోకలేక సంతసగ్రహించి యంచితప్రేక్షావత్తరం బరీతయిచ్చు భావ మానహిల్ల గృహవాటికాకీర పారావత కులంబులునుగల కలిత లయలలిత కలకాకుభావంబు దులకించు కులుకుటెలుంగులుగల కలికిపలుకు లవికలంబులుగాఁ గులుకరింప దొరకొనిరొఁ బ్రతికల నవనవాయిత ప్రౌఢి యువమిథున రతిపరిమళంబులఁ గలపడంబయి పోలుకొనఁగ వికసనారంభ కుంభ జంభోజముకుళ సుకుమారసౌరభంబు సారెకు వెదచల్లుచు నల్లనల్లన సంచరించు చల్లకరువలి బలంగములు తెరువరుల తనువుల నవిరళముగఁ దలకొనం బులకాంకురంబులు మొలపించు గతదివసావసాన సమయంబున జిగీషిత దేశాంతరుండైన భాస్వంతుచేత నాత్మతేజస్సమర్పణానల్ప లాలనాపురస్సరంబుగా నియోగింపంబడియుం దమతమయున్న భవనంబుల నివసించు కొంచెపుఁ జీఁకటులునే కాని నానాతమోనీకంబులం బోకార్పలేని తప్పుగలిగి యున్నయది గావున నా వేళ కాపన్నంబగున యావాసరాధీశురాక యాకర్ణించి కార్యవైకల్యంబు నవాకులత్వంబు నొందెనో యన నప్పుడతిగి దీపకళికలు వెలవెలంబాఱె విక్రమవిహారంబు ముగియించి గవుసెనఁబోదివిన కుసుమకోదండు వెండిజలపోఁత దళుకుటరిగ తెలుఁగున మెఱుంగడంగియుండు రాజమండలంబు మాఁగుడువాటి కానిపించెఁ

[సశేషము.] పింగళి-సూరన్న.

ఆంధ్రకవులచరిత్రము, మధ్యకవులు. (౩౬౭-వ పుట శేషము.)

పింగళి సూరనార్యుఁడు.

పింగళి సూరన్న నియోగి బ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; గౌతమ గోత్రుఁడు. ఈతనితాత సూరన్న; తండ్రి యమరన్న; తల్లియబ్బమ్మ; అమలన్న, ఎల్లన్న, తమ్ములు. విష్ణుపురాణమును రచియించిన వెన్నెలగంటి సూరన్న తరువాత నున్నందున, ఈతనిని పింగళి (వెనుకటి) సూరన్న యందురని యొకానొకరు చెప్పిరి గాని యది సరిగాదు. పింగళియనునది యీకవియొక్క గృహనామము. ఈతని పూర్వులును పింగళివారనియే చెప్పఁబడుచువచ్చిరి. పింగళియనునది కృష్ణా మండలములోని యొకయూరు. కాఁబట్టి యీ గ్రామనామమునుబట్టియే యీకవివంశము వారికిట్టువంటి పేరుకలిగినది. ఈకవి ప్రభావతీ ప్రద్యుమ్నమునందు తనవంశమునకు మూలపురుషుఁడయిన గోంకనామాత్యునివర్ణించుచు, ఆతనిని పింగళి పురాంకునిగా నీక్రింది పద్యమునందుఁ జెప్పియున్నాఁడు—

క॥ ఆ గౌతమ గోత్రంబున । నాగమనిధిపుట్టె గోంకనామాత్యుఁడు స
ద్భోగక్షేత్రస్వామ్య స । మాగతిఁ బింగళి పురాంకుఁడై యతఁడొప్పెన్.

ఈ పింగళి గోంకనామాత్యుఁడే పేకియనుదానిని దాసినిగా నేలిన ట్లీగ్రంథములోని యీక్రింది పద్యమునఁ జెప్పఁబడినది:—

ఉ॥ పేర్వెలయంగ నాఘనుఁడు పింగళి గోంకబుధోత్తముండు గం
ధర్వి నొకర్తుఁ బేకియనుదానిని దాసిఁగ నేలె యోగితా
గర్వనుధావ్రుఁడై నెలతె గొపకువారుని ఖడ్గసర్గకన్
బర్వపు నిండువెన్నెలలపై నెలిచూపెడు కీర్తిన పదన్.

ఈ పింగళివారి పేకికథను జను లీప్రాంతములయం దిప్పడు సహితము వాడుకగా చెప్పుకొనుచున్నారు. పింగళి గోంకనామాత్యుఁ డొకనాఁడరణ్యములో సంచరించు చుండఁగా, ఆతని కొక సుందరమయిన పూస దొరకినదఁట. అతఁ డాపూసను దెచ్చి తనపెట్టెలో వేసి దాచెనఁట. ఆదినమునందే పేకియను పేరుతో నొకతెవచ్చి వారియింట దాసిగా కుదిరి మిక్కిలి విశ్వాసముతో పనులుచేయ మొదలుపెట్టెనఁట. ఇట్లు కొంతకాలము జరగినతరువాత గోంకనామాత్యుని భార్య గర్భవతియై ప్రసవ సమయము సమీపించినప్పు డాపురిటింటిలో పేకిని కావలిపెట్టిరనియు, అది యా కావలియున్న దినములలో నొకనాఁటిరాత్రి తానుశయనించిన స్థలమునుండి లేవకయే నాలుకను దీర్ఘముగ చాచి దానితో దీప మెగసనఁద్రోచెననియు, అదిచూచి యాతనిభార్య భయపడి జరగినవృత్తాంతమును మఱునాఁడు భర్తతో చెప్పెననియు, అందుమీఁద వారు దాని నేలాగునైన వదల్చుకోవలెనని యెటువంటి యసాధ్యము

లయిన పనులు చెప్పినను చేకి వానినెల్ల నియమముతో నిర్వహించుచు వచ్చెననియు, అందుమీఁద వారు దానిని వదల్చుకొను సాధనము లేక కాశికిపోయి గంగ తెమ్మని దానిని దూరదేశమునకుఁ బంపి యది యింట లేని సమయమునందు సమస్త సామగ్రితోను పొరుగూరికి లేచిపోయిరనియు, ఇంతలో చేకి కాశినుండి గంగ తీసికొనివచ్చి యింటివారు పొరుగూరికి పోవుచున్న డింట దిగవిడిచిపోయిన నలుగురెత్తలేని పెద్ద రాతిరుబ్బురోటిని నెత్తిమీఁద పెట్టుకొని యిది మఱచివచ్చితిరని పొరుగూరికి పోయి వారిని చేరినదనియు, అప్పుడు గోంక నామాత్యుఁడు నీవు మమ్మెట్లు విడిచెదవని దానిని మంచిమాటలతో నడుగఁగా నాఁడరణ్యములో దొరకిన పూస నిచ్చివేసినరోజల పోదునని యది చెప్పెననియు, అంతట దానియభిమతమును దీర్చి వారు దానిని పంపివేసిరనియు, కథ చెప్పుచున్నారు.

ఈకవి పూర్వులు మొట్టమొదట కృష్ణామండలములోని వారయినను, తరువాత దక్షిణదేశమునకుఁ బోఁగా కృష్ణదేవరాయని యనంతరమునందు విజయనగర రాజ్యము చెడి యనేకులైన చిన్నచిన్న రాజుల యధీనమయియున్న కాలములో నితఁడు కందనూలు (కర్నూలు) మండలములోని యాకుపీడ, నంద్యాల, మొదలగు సంస్థానములలోఁ జేరినట్టు కానఁబడుచున్నది. ఈతఁడు కృష్ణదేవరాయనియొక్క యాస్థాన కవీశ్వరులయిన యష్టదిగ్గజములలో నొక్కఁడని కొందఱు చెప్పుదురుగాని యీ కవి యాకాలమునందుఁగాని యాసంస్థానమునందుఁగాని యున్నట్టు నిదర్శనము లేవియుఁ గానరావు. ఈసూరకవి పదునాఱవ శతాబ్దమధ్యమునం దున్నట్లూహించుట కనేక నిదర్శనములు కనఁబడుచున్నవి. ఈకవి రచించిన కళాపూర్ణోదయము నంద్యాల సంస్థానాధిపతియైన కృష్ణరాజున కంకితము చేయఁబడినది. ఈ కృష్ణరాజార్వీటి బుక్కరాజుయొక్క యాఱవ సంతతివాఁడయినట్లు కళాపూర్ణోదయములోని కృతిపతియొక్క వంశానువర్ణనమువలన స్పష్టముగాఁ గానఁబడుచున్నది. అర్వీటి బుక్కరాజుయొక్క పెద్దకుమారుఁడు సింగరాజు; అతనిపుత్రుఁడు నరసింగరాజు; అతని పుత్రుఁడు నారపరాజు; అతని పుత్రుఁడు నరసింగరాజు; అతని పుత్రుఁడు కళాపూర్ణోదయము కృతినందిన కృష్ణరాజు. అర్వీటి బుక్కరాజు క్రీస్తుశకము ౧౪౭౩వ సంవత్సరము మొదలుకొని ౧౪౮౧వ సంవత్సరము వఱకును రాజ్యముచేసెను. అటుతరువాతవచ్చిన యతనిసంతతివారు నలుగురు నొక్కొక్కరిరువదేసి సంవత్సరము లుండిరనుకొన్న పక్షమున, ఈ కృష్ణరాజు క్రీస్తుశకము ౧౫౭౦వ సంవత్సర ప్రాంతముల నున్నట్టెంచవలసి యున్నది. ఈకృష్ణరాజు విజయనగరమును సదాశివదేవరాయలు పాలించుచుండిన కాలములో నంద్యాలరాజయి యున్నట్టు కానఁబడుచున్నది. కృష్ణదేవరాయని యనంతరమున ౧౫౩౦వ సంవత్సర

మున రాజ్యమునకు వచ్చిన యచ్యుతదేవరాయఁడు ౧౫౪౨ వ సంవత్సరమునందు మృతినొందెను. ఆకాలమునందు సదాశివదేవరాయఁడు పసివాఁడయినందున సలకము తిమ్మయ రాజ్యమును దానాక్రమించుకొని కృష్ణదేవరాయల యల్లుఁడయిన రామరాజును రామరాజు తమ్ముఁడయిన తిరుమల దేవరాయనిబట్టి చెఱలోఁబెట్టవలెనని ప్రయత్నింపఁగా వారిద్దఱును పెనుగొండకు పాఱిపోయి యక్కడఁ గొంత సైన్యమును గూర్చుకొని తరువాత కందనూలురాజు మొదలయినవారి సాహాయ్యమును బొంది విజయనగరము మీఁదికి దండెత్తివచ్చి సలకము తిమ్మయనోడించి చ పి ౧౫౪౨ వ సంవత్సరమునకు సరియైన శుభకృత్ సంవత్సర జ్యేష్ఠమాసమునందు బాలుఁడయిన సదాశివరాయని సింహాసన మెక్కించిరి. ఈకార్యమువలన రామరాజు సదాశివరాజ్య సంస్థాపకుఁడని పేరుపొంది, పేరునకు సదాశివరాయఁడే రాజయినను నిజమయిన యధికారమునంతను దానే వహించి రాజ్యపరిపాలనము చేయుచుండి ౧౫౬౪ వ సంవత్సరమునందు మహమ్మదీయరాష్ట్రీయులవారి సేనతో తళ్ళికోటవద్ద జరగిన యుద్ధమునందుఁ జంపఁబడెను. అప్పుడు మహమ్మదీయప్రభులు విజయనగరమునందుఁ బ్రవేశించి యనేక క్రూరకృత్యములను జరపి రాజ్యమంతయు పాడుచేసి తమలోఁదమకు సంభవించిన కలహములవలన రాజ్యమును పూర్ణముగా నాక్రమించుకొనక వెడలిపోయిరి. తరువాత నయిదు సంవత్సరములవఱకు రాజ్యమించుమించుగా నరాజకముకాఁగా నీలోపల ౧౫౬౭ వ సంవత్సరప్రాంతమున సదాశివరాయఁడు స్వర్గస్థుఁడయ్యెను. ఆసంవత్సరమునందే తిరుమలదేవరాయఁడు విజయనగరమును విడిచి పెనుగొండఁజేరి తాను రాజునని ప్రకటించి ప్రమోదూత సంవత్సరములోనఁగా ౧౫౬౮ వ సంవత్సరమున పెనుగొండ రాజ్యమునందు స్థిరపడి ౧౫౭౨ వ సంవత్సరమునందు లోకాంతరగతుఁడయ్యెను. ౧౫౭౨ వ సంవత్సరమునకు సరియైన అంగిరస సంవత్సర వైశాఖ శుద్ధదశమినాఁడాతని పుత్రుఁడయిన శ్రీరంగరాయలు రాజ్యమునకువచ్చి ౧౫౮౫ వ సంవత్సరమువఱకును రాజ్యము చేసి స్వర్గస్థుఁడయ్యెను. ౧౫౮౫ వ సంవత్సరమునకు సరియైన పార్థివ సంవత్సర మాఘశుద్ధదశమినాఁడాతని తమ్ముఁడయిన వేంకటపతిరాయఁడు సింహాసనమునకు వచ్చినతోడనే తనరాజధానిని పెనుగొండనుండి చంద్రగిరికిమార్చి ౧౬౧౪ వ సంవత్సరమువఱకును రాజ్యముచేసి సంతానహీనుఁడయి పరమపదమును బొందెను. నంద్యాలరాజయిన కృష్ణరాజు సదాశివదేవరాయని కాలములోనివాఁడయినందున, అతని రాజ్యకాలము ౧౫౬౪ వ సంవత్సరమునకు లోపల నారంభమయియుండును. కాఁబట్టి పింగళిసూరన్న నంద్యాల సంస్థానమునందుండి కృష్ణరాజునకుఁ గళాపూర్ణోదయము నంకితము చేసినకాల మించుమించుగా ౧౫౬౦ వ సంవత్సరప్రాంత

మని చెప్పవచ్చును. ఈసదాశివదేవరాయఁడచ్యుతదేవరాయని కుమారుఁడయి నట్లు కొన్ని శిలా తామ్ర శాసనములయందుఁ జెప్పఁబడినది గాని కృష్ణామండలము లోని నరసైనపల్లె తాలూకాలో దొరకిన శాలివాహనశకము ౧౪౮౧ సిద్ధార్థి సంవత్సరమునకు సరియైన హూణశకము ౧౫౬౦వ సంవత్సరపు సదాశివరాయల తామ్రశాసనములో నతఁడు రంగరాజునకును తిమ్మాంబకును బుత్రుఁడయినట్లును రామరాజునకు మఱఁదియైనట్లును ఈక్రిందిశ్లోకముచేఁ జెప్పఁబడినది—

"తిమ్మాంబా వరగర్భ మౌక్తికమణీ రంగక్షితీంద్రాత్మజః
అత్రాలంకరణేన పాలితమహా కర్ణాట రాజ్యశ్రియా
శౌర్యౌదార్య దయావతాస్య భగినీ భర్త్రా జగత్రాయిణా
రామాఖ్య ప్రభుణాప్యమాత్య తిలకైః కృప్తాభిషేక క్రమః"

ఈశ్లోకమునందలి రంగక్షితీంద్రుఁడన్నది ప్రమాదజనితమేమో! నంద్యాలకృష్ణరాజు వేంకటపతిరాయల రాజ్యారంభదశలోను జీవించియున్నాఁడఁట. అందుచేత నతఁడు ౧౫౮౬వ సంవత్సరమునకుఁ దరువాతకూడ నల్పకాలము రాజ్యమేలి యుండెను.

మఱియును కళాపూర్ణోదయములో కృష్ణరాజు తాతయగు నారపరాజును వర్ణించుచో నతఁడు కుతుబ్‌మల్కును కొండవీటివద్ద నోడించిన ట్లీక్రిందిపద్యము నందుఁ జెప్పఁబడినది—

చ॥ వదలక యుత్కళేంద్రునకు సహాయి బరీదునిదండనాథుఁడౌ
గుదుపనమల్కుఁడల్లడిలఁగొట్టె మహోన్నత సంగరంబులో
నెదిరిచి కొండవీటికడ నెవ్వరుసాటి విచిత్రశౌర్య సం
పదపసనారసింహ విభుపట్టికి నారనృపాలమౌళికిన్.

గోలకొండయందు కుతుబ్‌షావంశ రాజ్య సంస్థాపకుఁడైన యీకుతుబ్‌మల్కు క్రీస్తుశకము ౧౫౧౮ వ సంవత్సరము మొదలుకొని ౧౫౪౩ వ సంవత్సరమువఱకును గోలకొండయందు రాజ్యము చేసెను. కృష్ణదేవరాయని కాలములో కొండవీటివద్ద జరగిన యీయుద్ధము ౧౫౧౫ వ సంవత్సరమునందగుటచేత నాతనితో యుద్ధము చేసిన నారపరాజు మనుమఁడయిన కృష్ణరాజు తరువాత ముప్పది నలువది సంవత్సరములయిన పిమ్మట రాజ్యము చేసెననుట సత్యమునకు దూరము యుండదు. కాఁబట్టి దీనినిబట్టియు సూరకవి ౧౫౬౦ వ సంవత్సర ప్రాంతములయందున్నట్లు నిశ్చయింపవలసియున్నది. ఈవిషయము నే రాఘవపాండవీయములోని కృతిపతి వంశానువర్ణనమునుండియు నొకవిధముగా నూహింపవచ్చును. రాఘవపాండవీయము కర్నూలుమండలములోని యాకుపీటి సంస్థానాధిపతియైన పెదవేంకటాద్రి కంకితము చేయఁబడినది. ఆకుపీడు కోవిలకుంటకు పడమట నాలు క్రోసుల దూరములో తుంగ

భద్రా తీరమునందున్నది. అందు విరూపాక్షస్వామి దేవాలయమున్నది. ఈ వేంకటాద్రియొక్క తాతయయిన యిమ్మరాజు రాజమహేంద్రవరమును జయించినట్లీ క్రిందిపద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.—

క॥ రాజమహేంద్రవరాధిపు । రిఁ జైత్రవిచిత్రములఁ బరిభావితుఁడై
యాజిఘనుండా యిమ్మమ । హీజాని ప్రసిద్ధిఁ గాంచె నెంతయు మహిమన్.

రాఘవపాండవీయ కృతిపతితాతయయిన యీ యిమ్మరాజును, కళాపూర్ణోదయ కృతిపతితాతయయిన నారపరాజును, కృష్ణదేవరాయని కాలములో నాతనికి లోఁబడిన సామంతరాజులయి యుండి, యాతనితోఁ గలిసి సేనాధిపతులుగా మహమ్మదీయులు మొదలయినవారితో యుద్ధము చేసిరని తెలియవచ్చుచున్నది. కృష్ణదేవరాయనికి సహాయులుగా నున్నవారిని వర్ణించిన కృష్ణరాజవిజయములోని యీ క్రిందిపద్య మీసంగతిని కొంత స్థాపించుచున్నది.—

సీ॥ కోటలు దుర్గముల్ గొనుచుఁ దోఃపటుబల ఖ్యాతి జేమించు నార్వీటివారు
కంటకాహితకంఠ లుంటనోద్ధతలీల దంటలై తగు తోరగంటివారు
నిబ్బరంబుగ శత్రునికరంబు నడఁగించి ధీరులై మించు గొబ్బూరివారు
బాలదోర్బలలీల పరదారిసంఘంబుఁ దూలించి వెలయు నంద్యాలవారు
నాదిగాఁ గల్గురాజులు మేదురగతిఁ । దుర్భవగోరలును బోయలు దురుసుగాఁగఁ
బ్రతిదినంబును ఘోరసమారణమునఁ దప్ప నిలిచిపోరాడె గజపతిబలములపుడు.

౧౫౧౫ వ సంవత్సరమునందు కృష్ణదేవరాయలు రాజమహేంద్రవరమును జయించెను. కాఁబట్టి యిమ్మరాజు కాలమున నాతనితో నుండియుండును. దీనినిబట్టి చూచినను సూరనార్యుని కాలము పయిని చెప్పఁబడినదే యయియుండవలెను. ఈ యారువీటిరాజులు విజయనగర రాజులకు లోఁబడినవారయినందుకు నిదర్శనముగా రాఘవపాండవీయములోని యుపోద్ఘాతములో నీ క్రిందివాక్యము కానఁబడుచున్నది.—

క॥ వడిగల తనాన పేరిగని । కడిమిమడిపనఁ బ్రాభవమున విజయనగరిలోఁ
గడు నెన్న నేర్వఁగలమేల్ । నడకలఁ దెవ వేంకటాద్రి నరవరుఁడొప్పన్.

ఈ పద్యమునుబట్టి విజయనగర రాజ్యము చెడక యుండఁగా ౧౫౬౫ వ సంవత్సరమునకుఁ బూర్వమే రాఘవపాండవీయము రచియింపఁబడినదగుట నిశ్చయము.

కృష్ణదేవరాయని కాలములోనున్న ధూర్జటికవియొక్క మనుమఁడయిన కుమారధూర్జటి కృష్ణరాజవిజయమును రచించెను. అతఁడు కృష్ణరాజవిజయములోని యీ క్రింది పద్యమునందు

సీ॥ జగదధిష్ఠాన భాస్వజ్జ్యోతిఁ దగువాఁడు బ్రహ్మేశులకు దుర్గాయివాఁడు
చలిగట్టుగాపట్టి సామేనఁ గలవాఁడు చిలువతొడ్వై నెన్నెల్ చిలుకువాఁడు

వాఁడు వీఁడనక యెవ్వనినైనఁ బ్రోచువాఁ డఖిలదైవతగురుం డైనవాఁడు
లీలమై హాలంబు కేలఁ బూనినవాఁడు నలమేని డొరతూపు గలుగువాఁడు
కలితపంపాతటంబున నెలుచువాఁడు। శ్రీవిరూపాక్షశివుఁడు రక్షించు నెప్పు
డఖిల సద్గుణమణి పేటి యాకుపీటి। చిన్నవేంకటరాయని చెలువుమీఱ.

అని వర్ణించిన యీ చినవేంకటరాయఁడు రాఘవపాండవీయములో వర్ణింపఁబడిన కృతిపతి తమ్ముఁడయిన చినవేంకటాద్రియే యయినపక్షమున, ఈపద్యమును పయి కాలమును స్థిరపఱుచుచున్నది.

గ్రంథస్థములైన యీనిదర్శనము లిట్లుండఁగా మఱియొక కట్టుకథకూడ వాడుకలోనున్నది. ఈసూరనార్యుఁ డల్లసాని పెద్దన్నమనుమరాలి భర్తయనియు, చిన్నతనములో నితఁడు చదువులేక మూర్ఖుఁడై తిరుగుచుండుటచూచి యితనిని మాత్రమే కాక యీతని భార్యనుసహితము మూర్ఖభర్తదారకే నని యెల్లవారును పరిహసించుచువచ్చిరనియు, అందుమీఁద సూరనకు రోషమువచ్చి దేశాంతరము పోయి చదువుకొని పండితుఁడయివచ్చి రాఘవపాండవీయమును చేయనారంభించె ననియు, అప్పు డాచిన్నది తనభర్తను వెంటఁబెట్టుకొని తాతగారియొద్దకుఁబోయి నీమనుమఁడు రాఘవపాండవీయమును జేయుచున్నాఁడని చెప్పఁగా నతఁ డందులోని పద్యమునొకదానిని చదువుమనియడిగెననియు, అందుమీఁద సూరన "తలఁపం జొప్పడియెప్పనప్పుడు" అని పద్యము జదువనారంభింపఁగానే యల్లసానిపెద్దన యింతలోనే నాలుగు విఱుపులాయని యాక్షేపించెననియు, తరువాత సూరన పైభాగమునందుకొని "తదుద్యజ్జైత్ర యాత్రాసమ।త్కలికారింఖద సంఖ్యసంఖ్యజయవత్కంఖాణరింఖావిశృం।ఖల సంఘాత ధరాపరాగ పటలాక్రాంతంబు మిన్నేరన।ర్గళ భేరీరవ నిర్దళద్గగన రేఖాశేషపంకాకృతిన్॥" అని చదువఁగా మెచ్చుకొనెననియు, చెప్పుదురు. ఈకథ యెట్టిదైనను సూరన కృష్ణదేవరాయని తరువాతికాలపువాఁడైనట్లు స్థిరపఱుచుచున్నది. అల్లసాని పెద్దన కృష్ణదేవరాయని యనంతరమం దనఁగా ౧౫౩౦ వ సంవత్సరమునకు తరువాతకూడ జీవించియున్నందున, సూరనార్యుఁ డల్లసాని పెద్దన్న మనుమరాలిమగఁడయినను కావచ్చును. కళాపూర్ణోదయమును రచింపకపూర్వమునం దీకవి యాకుపీటి రాజులవద్ద మొట్టమొదటనుండి రాఘవపాండవీయమును జేసి వారి కంకితము చేయుటచే రాఘవపాండవీయము నీకవి ౧౫౫౦ వ సంవత్సర ప్రాంతములయందు మంచిపడుచుతనములో రచియించియుండును. ఇంతకుఁ బూర్వపుదైన గారుడపురాణము బాలకవిత్వమగుటచే నశించిన దేమో! తిక్కనసోమయాజికి తరువాత నింతప్రౌఢముగా కవిత్వముచెప్పిన తెనుఁగు కవి మఱియొకఁడు లేఁడు. ఈసూరనకావ్యరచనయందు సర్వతోముఖ చాతుర్యము

కలవాఁడు. ఈతని కవిత్వము మృదుపదగుంఫితమై ద్రాక్షాపాకముగా నుండును. ప్రభావతీప్రద్యుమ్నములోని యీక్రిందిపద్యమువలన నితఁడు గరుడపురాణమును, రాఘవపాండవీయమును, కళాపూర్ణోదయమును, ప్రభావతీప్రద్యుమ్నమును, మఱి కొన్ని గ్రంథములను రచియించినట్లు కానఁబడుచున్నది.

మ॥ జనముల్ మెచ్చఁగ మున్రచించితి సదంచద్వైఖరిన్ గారుడం
బును శ్రీరాఘవపాండవీయముఁ గళాపూర్ణోదయంబున్ మరిన్
దెనుఁగుం గబ్బము లెన్నియేనియును మత్పిత్రాది వంశాభివ
ర్ణన లేమిం బరితుష్టి నాకవి యొనర్పం జాల వత్యంతమున్.

ఇందు పేర్కొనఁబడినవానిలో గారుడపురాణముమాత్రము మాకు లభించినది కాదు. రాఘవపాండవీయము క్లిష్టార్థములు లేక మృదుమధురసులభపదములతో రామాయణభారతార్థములు వచ్చునట్లుగా రచియింపఁబడిన శ్లేషకావ్యము. ఇంతటి సులభశైలితో సంపూర్ణశ్లేషకావ్యమును రచియించుట మఱియొకరికి సాధ్యము కాదు. ఈగ్రంథముయొక్క ప్రౌఢిమను కృష్ణరాజు మెచ్చుకొన్నట్లుగా కవియే కళాపూర్ణోదయమునం దిట్లు చెప్పియున్నాఁడు.—

మ॥ ఇటు మున్గారుడసంహితాది కృతు లేవింపొందఁగాఁ జెప్పనే
ర్చుట విస్తారము చెప్ప నేల యవిసంస్తుత్యోభయశ్లేష సం
ఘటనన్ రాఘవపాండవీయ కృతి శక్యంబే రచింపంగ నె
వ్వట నెవ్వారికి నీకె చెల్లెనది భాషాకావ్యముం జేయఁగన్॥

కళాపూర్ణోదయము విచిత్రమయిన కల్పితకథను గలదై తెలుఁగు గ్రంథములలో నిరుపమానముగా నున్నది. సంస్కృతనాటకములలో మాత్ర మిటువంటి కథాచమత్కారము కానఁబడుచున్నది గాని తెనుఁగులో నెక్కడను నింతవింతదైన కల్పితకథ మఱియొకటి కానరాదు. ఇది నాతికఠినమై మృదుమధురశైలి గలదై యున్నది. ప్రభావతీ ప్రద్యుమ్నము చక్కనిస్వభావోక్తులను గలదయి లలితపదఘటితమై కథాచమత్కృతిగలిగి చదువువారికి కర్ణరసాయనముగా నుండెడు ప్రౌఢకావ్యము. ఈతఁడు రచియించిన పుస్తకములలో నిది కడపటిదగుటచేతఁ గవి దీనిని ౧౫౭౦ వ సంవత్సరప్రాంతములయందు రచియించియుండును. ఈకాలముననే యీతఁడు వయసుమీఱినవాఁడగుటచేతఁ దరువాత శీఘ్రకాలములోనే కీర్తిశేషుఁడయి యుండవచ్చును. ఈతని కవిత్వశైలి తెలియుటకై పైపుస్తకములనుండి రెండేసిపద్యముల నిందుదాహరించుచున్నాను:—

రాఘవపాండవీయము.

ఉ॥ హారిమృగవ్యవస్య విహితాదరుఁడా ధరణీశశేఖరుఁడ
ధ్వారచితశ్రమాకలితుఁడై కడుమెచ్చె సుతాపగాజలా
సారసమాగమార్ద్రిత మసారససారస సారసౌరభో
దీరణకారణంబు నతిధీర సమీర కిశోరవారముల్.—ఆ. ౧.

చ॥ అలవిరియుంగలేక యితరాంగనలంబలె నన్ను నిమ్మెయిం
గలఁచుటయుక్తమే యొదవుఁగాక భవత్కృత దుష్టచేష్టితం
బులకుఫలంబు నేఁడొకటి పూర్ణముగానుపభోగ్యమైకడుం
జలమున నెంచు నీమగతనంబు కడఁకల రూపుమాలుటల్.—ఆ. ౩.

కళాపూర్ణోదయము.

శా॥ ఆమ్నాయీపలుకెల్ల నెంతయు నిజంబై యిష్ట గాన్పించెనే
నిమ్మాయావిప్రకార మిట్లగుట యూహింపంగ లేకొక్కయు
ర్థమ్ముల్ వీనికృపం గడింతునని యత్యంతాశ క్రేళ్ళేఁపఁగా
నిమ్మాడ్కిం దెగివచ్చితిం దెరువు లేదీపాటు దప్పింపఁగన్.—ఆ. ౪.

చ॥ అనవిఁక నేమిచెప్పుదు జలాధిపయాయతి ముఖ్యుఁడంత నె
మ్మనమునఁబట్టలేక ప్రతిమల్ బిగియారఁ గవుంగిలించె నిం
పొనరఁగ లేచివచ్చి కడునొక్క మఱుంగునవప్పు సుగ్రహుం
డునికి యెఱుంగమిన్నగిరియొత్తుఁడఁగ లేకతఁడుంగికాకికన్.—ఆ. ౫.

ప్రభావతీప్రద్యుమ్నము.

ఉ॥ పాశిదొ అంగఁజన్నె యొకపట్టునఁ గొల్చెదనంచు నెంతమా
టాడితి సర్వదైవతకులాధిప యోపలబఁడ్డువచ్చు బం
డ్లోడలవచ్చు నొండొరుల కొక్కొకచో ననువాడుటాలకుం
గూడుట యిష్టబంధులకుఁ గ్రొత్తయె నిత్తతి నింతయేటికిన్.—ఆ. ౧.

ఉ॥ పట్టిమఱుంగుపెట్టి నొడువంబని లేదది యెల్లభేరిచే
గొట్టుటగాక నిన్ గెలువఁగూడదునె మాటలనీవుకొంటిన
న్నట్టి శుభాంగుఁడీగమణి యాఁపలకాస్పద మిప్పుడాతనిన్
గట్టిగ నన్వయాదికథనంబుగఁ జెప్పియనుగ్రహింపవే.—ఆ. ౩.

పింగళి సూరన్న గిరిజాకళ్యాణములోనిదని యీక్రిందిపద్యము రంగరాట్ఛందస్సులో నుదాహరింపఁబడియున్నదిగాని యీపుస్తకము నాకు లభించలేదు.—

క॥ కోపాటోపంబున ధర । ణీపాలకచంద్రముఁడు మునిశిఖామణులకొ
ప్రాపింపినవాడు దురా । లాపములాడుచునుబోయి రాసమయమునన్.

జయద్రథనాటకము. (౩౭౪-పుటశేషము.)

[కలహప్రియుడు ప్రవేశించును.]

జయం—కలహప్రియా! మంచిసమయమునకే వచ్చితివి.

కల—అయితే నీకు రాత్రినిద్రాలేనేలేదా?

జయం—లేదు. మనము మాటాడుచుండగానే తెల్లవారినది. నేనుమనయజమానురాలిగారితో మాటాడుటకు సమయము చేయుటకై నీ భార్యనునీతో చెప్పకయే లోనికిపంపితిని—క్షమింపుము.

కల—నేనును లోనికిబోయి జయద్రథు నవతలకు గొంపోయెద. నీవామెతో నెమ్మదిగ మాటాడవచ్చును.

జయం—నీకు పదివేల నమస్కారములు (కల—నిష్క్రమి)

ఇతనికన్నదయావంతుడును సద్గుణవంతుడునగు మానవుండెచ్చటనైననుండునా!

[దుర్గుణ ప్రవేశించును]

దుర్గు—జయంతా! మీకు, శుభమగుగాక! తమకు జరిగిన యన్యాయమునకు నాకు చాల విచారముగానున్నది. ఐన నెప్పుడును చీకటియేయుండదు. దైవమును నీకు తోడ్పడును.

బాబుగారు నమ్మగారును మీవిషయమై మాటాడినారు. అమ్మగారు మీపని మీకొసగుమని నొక్కి నొక్కి చెప్పుచున్నారు. బాబుగారును మీవల్ల గాయములు తిన్నయతడు గొప్పవాడనియు, అందువలన నిప్పుడుమీకుపనియియ్యవీలు లేదనియు వీలుచిక్కిన తక్షణమే యిచ్చుచున్నామనియు ననుచున్నారు.

జయం—అయిన నాకామెతో నొక్కసారి మాటాడవలెనను తలంపు బలముగానున్నది. కొంచెము సమయము చెప్పుము.

దుర్గు—లోపలకు దయచేయుము. నేను సమయము చెప్పెదను.

జయం—మంచిది. సంతోషము.

(ఇద్దరు నిష్క్రమించుచున్నారు.)

రంగము—కోటగది.

[జయద్రథుడును కలహప్రియుడును ఉద్యోగస్థులును]

జయద్ర—కలహప్రియా! ఈ యుత్తరముల నా నావికునకిచ్చి మహారాజునకు నావందనము లర్పింపుమని చెప్పి పంపుము. ఇంతలో నేను మన కొత్తకోట పనుల జూచుచుండెద. నీవు త్వరితముగా నడుగుపెంచి నన్నటగలసికొమ్ము.

కల—చిత్తము. సెలవొసగుడు. పోయివచ్చెద.

జయద్ర—ఈ చేరువనిర్మింపబడుచున్న మందిరము పరీక్షింతము రండు.

ఉదో్య—చిత్తము.

రంగము 3. కోట యుద్యానవనము.

(గుణవతి, జయంతుడు, దుర్గణ మాటాడుచు)

గుణ—జయంతా! సందేహింపకుము. నాశక్తికొలది నీకుసహాయము చేసెదను.

దుర్గ—అమ్మా! ముఖ్యముగా చేయుండి. నాపెనిమిటియు నీవిషయమును మిగుల విచారించుచున్నారు.

గుణ— నీ పెనిమిటి బహుయోగ్యుడు—

జయంతా! నీకిక విచారింప బనిలేదు. మునుపు నానాధునకు నీకు నెంతస్నేహముగా నుండెనో యంతస్నేహము మరల కలపెదను.

జయం—ఎప్పటికయిన నన్ను నీ దాసునిగా నేలుకొనుచుండవలెను. నాకు మీకన్న వేరుదిక్కు లేదు.

గుణ—నీసంగతి నాకిదివరకే తెలియును. నా నాధులు లోకమునకు వెఱచి నీపై నెంతవఱకు కోపమావశ్యకముగా చూపవలసియుండునో యంతమాత్రమె చూపగలరు. నీవిక వెఱవకుము.

జయం—అమ్మా! లోకభీతి కంతముండకపోవుటచే నేను నాపని కెన్నటికిఁ దూరము కావలసివచ్చునేమో. ఇదిగాక నేను ప్రభువులసన్నిధి నుండనిచో వారునన్నును నేనిదివరకుపడ్డకష్టమును మరతురేమో యను శంకబాధించుచున్నది.

గుణ—ఎంతమాత్రమును సందేహింపకుము. నేను పట్టినకార్యము సాధించువరకును మానను. నా నాధులకెన్నివిధములనయిన విన్నవించికానిచో నాజ్ఞాపించిరైన నీపని నీకిప్పింపగలను. ప్రాణత్యాగమునకయిన నొడంబడుదుగాని చేపట్టిన కార్యమును విడువను. గుండెదిట్టము చేసికొని సంతోషముగానుండుము.

దుర్గ—అమ్మా! బాబుగారు వచ్చుచున్నారు.

జయం—నాకు సెలవొసగుడమ్మా!

గుణ—ఏమి? ఇచ్చటనేయుండి నేను నీవిషయమును వారితో మాటాడుటకనవా?

జయం—ఇప్పుడు నామనస్సు చిక్కులి చెడుస్థితిలోనున్నది. నేనిప్పుడు నిలిచి మాటాడలేను.

గుణ—నీయిష్టము. [జయంతుడు నిష్క్రమించును]

[జయప్రభుడును కలహప్రియుడును ప్రవేశించుచున్నారు.]

కల—హౌరా! ఎంతపని!

జయ—ఏమీ? కలహప్రియా! అంటివి.

కల—ఏమియును లేదు—ఏమయిన నంటినేని నాకు జ్ఞాపకమును లేదు.

జయద్ర—ఆవెడలునది జయంతుడు కాడా?

కల—జయంతుడా? కాదు జయంతుడు కాడు. అతడయిన మిమ్ములను జూచిన తోడనే దొంగవలె పారిపోవునా!

జయద్ర—తప్పకయతడే—సందేహము లేదు.

గుణ—ప్రాణేశ్వరా! తొల్లి మీకృపాపాత్రంబయ్యు గ్రహచారవశంబున నేటికి మీ కోపభాజనంబయిన యొక్క సత్పురుషునితో నిప్పుడు మాటాడితిని.

జయద్ర—ఎవరాతడు?

గుణ—ఏమి. మన జయంతుడు.

క॥ తన మదికందితి నేనియు
మమకారంబున నునాడు మనవిని వేగం
బమరగ జేసెద నేనియు
క్షమియింపగవలె జయంతు సద్గుణవంతున్.

సీ॥ యోగ్యతా యోగ్యతల భేద మెప్పమీర
కనుగొనెడిశక్తి నాయందు గలిగెనేని
యెఱిగి యెఱిగి యేదోషం బెపుడు జేయ
జాలడతడంచు జెప్పనే సాహసింతు.

కాన చివరవారతని తప్పుమన్నించి మరల నాతని పని యాతనికీయదగు.

జయ—ఆతడిప్పుడే నావెడలె నిటనుండి.

గుణ—ఔను.

క॥ కట కట తనదుఃఖంబున
నటనొకపాల్ విడిచినాక నిశ్చలుడగుచున్
పుట పుట నశ్రువులొలుకగ
నటు చనె క్షమియించి నాథ యతనిన్ దేవా.

జయ—ప్రాణనాయకీ! అట్లొనర్చుట యిప్పుడు తగదు. కొంతకాలము జరుగవలెను.

గుణ—ఎన్నిదినములు.

జయద్ర—నీవట్లు చెప్పుచుంటివి గాన త్వరితముగానే పిలిచెదను.

గుణ—ఈదినమున రాత్రిభోజనమునకు పిలిపించెదరు.

జయద్ర—ఈరాత్రి కాదు.

గుణ — రేపు మధ్యాహ్నమా?

జయచంద్ర — రేపు నేనింట భోజనము జేయుదు. కోటలో సామంతనాయకులతో విందున కేగవలెను.

గుణ — అయినచో రేపు రాత్రి కావచ్చును. రేః మొదల నెల్లుండి మధ్యాహ్నమాగును. నాయందనుగ్రహించి మూడుదినములు దాటకుండ పిలువవలెను.

సీ॥ మిత్రుడీతండని శత్రుడాతండని యుద్ధంబుల నొకింత బుద్ధినిడక
శిక్షింపవలె తప్పు జేసినతోడనే యెల్లరకభేదంబు లిడకమదిని
కానిచో గష్టంబు సేనలమలపంగ నొక్కటియనియెడి యుక్తిచెప్ప
నాతనిపనినుండి యవలదోయుటకునై కారణంబంతగా కానబడదు
గీ॥ మరచిరేమీరు మన పెండ్లి జరుగుకొరకు
మీదుగుణములు వర్ణించి నాదుమదిని
మిమ్ము జేరంగ జేసిన మిత్రుడితడు
బిల్వడాతని నాపైని ప్రేమనైన॥

నాథా! ఎప్పుడు బిలిచెద రాతనిని నిశ్చయము తెలిసింపుడు. నాకు వింతగా నున్నది! మీరడిగితిరేని దేనినైన నేనింత సేపీయకుండగలనా?

జయచంద్ర — అతని యిష్టము వచ్చినప్పుడు రావచ్చును. నీవేమియడిగిన లేదనను.

గుణ — నాకిదియొక గొప్పబహుమానము గాదు. తను యుపయోగము కొరకు శరీరమున కారోగ్యమగు వస్తువుల భుజించుమని గాని తగిన వస్త్రములు ధరించుమని కాని చెప్పెడు రీతినే యిదియు జెప్పితిని. నాపైని మీకుగల ప్రేమ పరీక్షించుటకు.

క॥ ఒసగితి వనుటకె గుండెలు
పసచెడి యదలంగ, జేయ బహుకష్టంబై
యొసగెదు కార్యమె కోరెద
పసలేకున్నట్టి యిట్టిస్వల్పపుపని నా?

జయచంద్ర — నీమాట కెన్నఁడు నడ్డుచెప్పను. ఇప్పుడే పోయివచ్చెద.

(నిష్క్రమించుచున్నాడు.)

గుణ — వర్ధనా! రా మనమిటుపోవుదము.

(నిష్క్రమించును.)

జయచంద్ర — ప్రాణనాయకి! నీమాటకే నిదివరకెడుగు దాటియెరుగను. ఇకముందును దాటబోను.

కల—అయ్యో!—

జయద్ర—ఏమనియెదవు?

కల—తమ వివాహవిషయమంతయు జయంతుఁడెఱుఁగునా?

జయం—ఆతనికి మొదటినుండి తుదవరకు దెలియును. ఏల గుట్లడిగెదవు?

కల—నాకుగలిగిన యనుమానము నివర్తించికొనుటకే కాని యొకందునకు గాదు.

జయద్ర—నీకనుమానమేమి? కలహప్రియా!

కల—ఆతనికామెపరిచయము చాలకాలమునుండి యున్నదని నేననుకొనెదను.

జయ—పరిచయము లేకయేమి. మావివాహమునకు పూర్వము నుండియు మమ్ముల నాతండెఱుగును.

కల—ఔను. అందుకు సందేహము లేదు.

జయద్ర—సందేహము లేదూ? నిస్సందేహముగా నీమాటలలో నేమో యర్థమున్నది. జయంతుడు మర్యాదహీనుడా?

కల—మర్యాదస్థుడా!

జయద్ర—మర్యాదస్థుడు! ఔను. మర్యాదస్థుడు.

కల—ఆఁ! నాకు దెలిసినంతవరకు.—

జయద్ర—నీయభిప్రాయమేమి?

కల—అభిప్రాయమా!

జయద్ర—అభిప్రాయమా! ఏదియో చెప్పరానిమాట మనస్సులో దాచుకొని యున్నట్లు నామాటలకు ప్రతిధ్వని నిచ్చుచున్నావు. నీమాటల కేమో యర్థమున్నది. ఇప్పుడే జయంతుడు నా భార్యవద్దనుండి వెళ్ళినప్పుడు "ఎంతపని" యంటివి. ఏమిటి అంతపని? నా వివాహము నాతడెఱుగునని నే జెప్పినతోడనే సందేహము లేదంటివి. నీమనస్సులో నేదియో దాచిపెట్టుకొనినట్లు బొమలు ముడివైచితివి. నాబాగు గోరెదవేని నన్ను ప్రేమించెదవేని నీ మనస్సులోని గుట్టు బయలబెట్టుము.

కల—అయ్యా! తమయందు నాకుగల భక్తిశ్రద్ధలు తమరే యెఱుంగుదురు.

జయద్ర—

శా॥ నీమర్యాదయు భక్తిశ్రద్ధయును నేనిక్కంబుగా గాంచితే
నీమాటల్ కడు యోచనీయములుగా నిత్యంబు నూహించితే
యేమేమో బహుగూఢవాక్యముల నీవిట్లాడగా నాడగా
భీమంబైన భయంబు నామదిని నావిర్భూతమయ్యెన్ వడిన్॥

గీ॥ నీచజనులయందు నెలకొన్నచో నట్టి
పలుకులెప్పుడు నమ్మ నశేము గాదు
గాని సజ్జనులగు మానవోత్తములయం
దిరవుకొనిన భయమునీవె చెపుమ॥

కల—జయంతుడు బహుయోగ్యుడనియే నాయభిప్రాయము—

జయద్ర—నేను నట్లయోచించెదను.

కల—జనులు మనోవాక్కాయకర్మలయందు భేదించియుండుట బహు వ్యసనకరమయినపని.

జయద్ర—అధములు కొందరివిషయముననైన నీమాటనిజమే.

కల—సరే. అట్లయిన జయంతుడు బహుయోగ్యుడు.

జయ—ఈమాటలో నర్థము మరియునైకనగానున్నది. నాయందనుగ్రహించిరైన నీమనస్సులోని మాటలుబయలుపుచ్చుము. ఎంతచెప్పరానిమాటలైన చెప్పితీరుము.

కల—మహాప్రభూ! నన్ను తమరీవిషయమున క్షమించవలెను.

సీ॥ క్షమియించు ప్రభువ నన్ను విమలాత్మ యీయొక నీమాటకుత్తరంబీయజాల
మీసేవకుడ గాన మీకువశ్యుడనైన మనసున దాచిన మాటచెప్ప
మని యాజ్ఞయీయ గాజనునె యీరీతిగా నెవరికి దుర్బుద్ధి యెపుడు దోచ!
వెన్వనిమదిలోన నెల్లకాలంబును సద్బుద్ధులుదయించి సఫలతగను!

గీ॥ పసులతో తుల్యులగునట్టి దాససులను
ధనికులకు జీవనంబులు ధారవోసి
వారి యిష్టానువర్తులై వరలుచున్న
నింగితంబును దెల్పంగ నీయకొనరు.

జయద్ర—నీస్నేహితున కపకారమెద్దియో జరిగినదని నీవెరిగియుండియు మనసున దాచితివేని నీవు నామేలుకోరనివాడవనుటకు సందేహముండదు.

కల—ఉన్నను లేకున్నను పరితరునియందును తప్పులెన్నుటయే నానైజము. నిజమో, కల్లయోగాని నామనస్సున నొక తుచ్ఛాలోచన యుదయించినది. నాయట్టి చపలునూహల నెట్లయిననెంచి మీరు కష్టములపాలగుట నా యిష్టము కాదు. మీసౌఖ్యమునకుగాని మీమేలునకుగాని మీధైర్యస్థైర్యగాంభీర్యాదులకుగాని నా మాట తెలుంగుటవలన నష్టముండునుగాని లాభముండదు.

జయ—ఈమాటవలన నీయభిప్రాయమేమి?

కల—అయ్యా! స్త్రీపురుషులకెల్లరకు సద్వర్తనమే ముఖ్యభూషణము. ధనాదికంబు లెల్ల తుచ్ఛంబులు. నేను నాయొద్దనున్న ధనమిదివర కెవరివద్ద నుండెనో యిక ముందెక్కడకు బోవునో యెవ్వరెఱుంగుదురు? కాన జనంబుల కెల్ల బానిస వృత్తి నున్న ధనంబు దొంగిలించిన దొంగిలించకున్న నొక్కటియే. సద్వర్తనమాత్ర మట్లుకాదు. అదిపోయెనేని పోగొట్టినవారిని బాగుచేయకయే పోగొట్టుకొన్నవారి నతికష్టంబులలో ముంచును.

జయద్ర—దైవసాక్షి. ఇప్పుడు నీయాలోచన నెరింగితిరవశైన.

కల—నామనస్సు మీచేతిలో బెట్టినను మీరు కనుగొనలేరు. నామనస్సు నాయొద్ద నున్నంతసేపు నేను చెప్పనే చెప్పను.

జయ—అన్నా! ఎంతమాట యంటివి.

కల—మహాప్రభూ! పరుల సౌఖ్యముగోరు భార్యలనుమాత్రము మరువగూడదు. దుర్మార్గపుకృత్యంబులాచరించుచు తమ పతులంజూచి చిఱునవ్వులనవ్వుచుందురు. వారిదుష్కార్యము తెలిసికొని యూరకున్న కొంతమేలుగాని యెఱుగక మోసపోవుట మిక్కిలి వ్యసనకరమయినపని.

జయద్ర—ఛీ! ఛీ!

కల—తృప్తిగలవానికించుక భాగ్యమున్న నది సౌఖ్యదాయకమగును. తృప్తిలేక పేదనౌదునని భయముగలవాని కెంతభాగ్యమున్న నది యంతదుఃఖకరముగానే యుండును. దైవము మావంశంబు స్త్రీలనెల్ల పతివ్రతలుగా జేయుగాక!

జయద్ర—ఏమి యీమాటలెందుకు? నేనెట్టి యనుమానములలోనయిన కాలము గడపెదనని యెంచుచుంటివా? నాభార్య మిక్కిలి రూపసియనికాని, గానవిద్య యందు నిపుణురాలనికాని, చక్కగా మాటలాడుననికాని చెప్పుటవలన నా కెవ్విధమయిన యనుమానము పుట్టదుగదా? ఇట్టివన్నియు పతివ్రతలకు మరింత సౌందర్యమునిచ్చును. నీవుచెప్పినమాట లెంతమాత్రము బాగుగనున్నవికావు. నా భార్య నన్ను స్వంతముగా కోరుకొని పెండ్లియాడినది. ఛీ! ఛీ! నాకు తగిన కారణము కనబడువరకు అనుమానమయినపడను. అనుమానపడితినేని యది బుజువుకావలెను. ఈభారమంతయు నీపైనేయున్నయది

కల—చిత్తము. నాకు చాలసంతోషముగా నున్నయది. ఇకను నేను నాయొక్క భక్తిశ్రద్ధలు చూపించవచ్చును. తమరుమాత్ర మేవిధమైన యనుమానములేక జయంతుని మీభార్యను రెండుకన్నులతో గనిపెట్టియుండుడు. మాదేశపు స్త్రీల సంగతి నేనెరుంగుదును. వారి పతివ్రతాధర్మ మిట్టికార్యములు పతులెఱుంగక

చేయుటగాని జేయకుండుటగాదు.

జయ—నిజమేనా?

కల—మీచూపులవలన, మాటలనుజూచి వలచి తండ్రిని మోసపుచ్చినది.

జయ—నిజమే అట్లు చేసినది.

కల—ఇక చెప్పవలసిన దేమి? అంతచిన్నవాడె కనుకట్టుకట్టినట్లు తండ్రికన్నులు మూసిపెట్టి—పాపము తండ్రి మీమందువల్ల నట్లొనర్చె ననుకొనెనుగదా!— నన్నిట్టిమాటలాడినందుకు క్షమింపుడు.

జయద్ర—నీయెడల నేను బహుకృతజ్ఞుడనైయున్నాను.

కల—నామాటల వలన మీమనస్సుచలించినదని నమ్ముచున్నాను.

జయద్ర—లేదు. లేదు.

కల—చలించినదని నాకు భయముగానున్నది. నేనుజెప్పినమాటలు తమయందు నాకుగల ప్రేమాతిశయమువలన వచ్చినవనిమాత్రము తమరు యోచింపవలెను. ఇంతటితో తమరూరక యనుమానపడవచ్చునుగాని యంతకంటె నెక్కువ పనులుమాత్రము చేయకూడదు.

జయద్ర—భయములేదు. అట్లు చేయను.

కల—దేవరవారు. చేయరని యేనమ్ముచున్నాను.—జయంతుడు నాముఖ్యస్నేహితుడు అయ్యో! తమమనస్సు చలించినదిగదా.

జయద్ర—అంతగా చలించలేదు. నాభార్య పతివ్రతయనియే నాయభిప్రాయము—

కల—పతివ్రతయై యామె చిరంజీవియగుగాక! అట్లుతలచుచుండుటకు భగవంతుడు మీకు దీర్ఘాయువు దయచేయుగాక!

జయద్ర—అయిన ప్రపంచమున నెంత మోసమున్నది!

కల—అదేముఖ్యమగుసంగతి. తమయెదుట నోరువిడిచి చెప్పుమంటిరేని సృష్టిలో సంబంధముగల సర్వవస్తువులు నొకదానినొకటి యాకర్షించుచుండగా, తన బంధువర్గంబులోన నతిరూపవంతులును విద్వాంసులును గుణవంతులును నగు రాకొమరులగోరక సర్వవిషయంబుల హస్తిమశకాంతరభేదముగలవానిగోరుట— నన్ను క్షమింపుడు. ఆమెవిషయమయి నేనేదియు చెప్పుటలేదు.— కాని యిప్పుడు బుద్ధితెచ్చుకొని మిమ్మునుతమవారితో పోల్చిచూచినదని నాకుమాత్రము భయముగానున్నది.

జయ—సరే, సరే, ఈసంగతి నీవింక బాగుగ కనుగొనుము. నీభార్యనుగూడ కొంచెము కాచియుండుమని చెప్పుము. పిమ్మటమాటాడవచ్చును. [సశేషము]

స్త్రీ హి తో ప దే శ ము. (౩౯౦ - పుట శేషము.)

మ ం త్ర సా ని వి ష య ము.

గర్భవిషయమయిన యీ అధ్యాయమును ముగించి ప్రసవవిషయమయి వ్రాయుట కారంభింపకముందే మంత్రసాని నేర్పరుచుకొను విషయమయి కొంత వ్రాయవలసియున్నది. మంత్రసానిని ఏర్పరుచుకొనుటలో మనవారు ఎంతమాత్రమును జాగ్రత్తపుచ్చుకొనరు. తత్కాలమునకు కనబడిన దానిసేవర్తనో యొక తెలివితక్కువదానిని కోపిష్ఠయయి పనితెలియని దానిని తీసికొనివచ్చుట యొకగొప్ప దురాచారమయి యున్నది. మంత్రసానియొక్క లక్షణములుగాని, అది చేయవలసిన పనులుగాని, వాని నెరవేర్చుటలో దానికిఉండవలసిన నేర్పునుగాని యెటువంటివో అందునుగురించి పరిశీలించుటకు మనవారు కొంచెమైనను శ్రద్ధవహించుచున్నట్లు కనబడదు. మనదేశములో పనితెలిసిన మంత్రసానులు లేనేలేరు. మంత్రసానులను బాగుగా పరిశీలించి ఈక్రిందచెప్పబోవు లక్షణములు గలవారలను ప్రసవసమయమునకు కొన్నిమాసములకుముందే యేర్పరుచుకొని యుంచుకొనవలెను. అట్లు చేయుటవలన కొంచెమెక్కువ వ్యయమయినను మంచిదే కాని సొమ్మునకులోభించి తెలివితక్కువ మనుష్యులను తత్కాలమునకు కుదుర్చుకొన్నటకూడదు. సంచిలాభము చిల్లిపోగొట్టెనన్నట్లు తెలివితక్కువవారివలన వచ్చునష్టములు ఒకానొకప్పుడు తీరనిదుఃఖములుగానగును. మంత్రసానులను తగినంతసావకాశముగా కుదుర్చుకొని యుంచుకొనకపోయినయెడల మంచిమనుష్యులు తత్కాలమునకు సమకూడకపోవుట సరేకద, ఏకకాలమందే రెండుమూడుచోట్లకు పోవుచుండువారలను తీసికొనిరావలసి వచ్చినయెడల దానివలన చాలచెడుగులు సంభవించును. మంత్రసానిని ముందుగానే కుదుర్చుకొనియుండుట మంచిదని చెప్పుటకు మరియొక కారణము గలదు. ఏమనగా, ఒకవైద్యునికి శరీరతత్త్వము తెలిసియుండుటయు, అందునిమిత్తమయి వైద్యముచేయించుకొను వానిని తరుచుగా చూచుచుండుటయు యెంత ఆవశ్యకమో ఆట్లే గర్భిణిస్త్రీయొక్క శరీరతత్త్వము బాగుగా తెలిసియుండుటయు అందునిమిత్తమై ఆస్త్రీని ఆకాలములో తరుచుగా చూచుచుండుటయు మంత్రసానికంత ఆవశ్యకము గనుక మంచి మంత్రసానిని కొన్నిమాసములకు ప్రసవముగుననగా ఏర్పరుచుకొనవలెను.

మంత్రసాని లక్షణములు—ఇక మంత్రసానికి ఉండవలసిన ముఖ్యలక్షణములనుగురించి కొంచెము వ్రాయుచున్నాను—మంత్రసానిపనిచేయు స్త్రీ మధ్యవయస్సుగలదైయుండవలెను. పిన్నవయస్సుదైనయెడల తెలివి, నేర్పు లేనిదిగానుండును. వృద్ధురాలయినయెడల ఛాందసము, కోపము, మాంద్యము, మూర్ఖత్వమునుగలదైయుండును. కావున మధ్యవయస్సుగలదైయుండవలెను. నెమ్మదియు స్థైర్యముగలదిగానుండ

వలెను. మంచిదయగల హృదయము, వినయము, చురుకు, నేర్పు, నవ్వుముఖము గలదిగానుండవలెను. ఇటువంటి సుగుణసంపత్తి సర్వత్రయుండదు. కొందరికి స్వతస్సిద్ధముగాను సులభసాధ్యముగాను ఉండును. కొందరికి పట్టుపడనే పడదు. మెట్టుమీద మంత్రసాని సహజముగా మంచిదిగానుండవలెను గాని నేర్చుకొనిన మంచిది కానేరదు. మంత్రసానులలో కొంతమంది స్థూలకాయము గలిగియుందురు. వాండ్రు పనికిరారు. అట్టివారలకు నిద్రయెక్కువ మరియు గుఱ్ఱుపెట్టి నిద్రింతురు. బాలింతరాలికిని శిశువునకును అత్యంతోపయోగకరముగానుండి వారిని సర్వదా కనిపెట్టియుండవలసిన పనికి గురుపెట్టి నిద్రపోయినయెడల అయుపయోగము లేకపోవుటయే గాక గుఱ్ఱు వారినిద్రకును నెమ్మదికిని భంగము కూడ కలుగజేయును. మన దేశములో స్త్రీలయందు తరుచుగానుండు పరులసంగతులు చెప్పుకొను దోషము మంత్రసానులకు బొత్తిగానుండకూడదు. మంత్రసాని అధికప్రసంగినిగా నున్నయెడల దానివలన బాలింతరాలి మనస్సునకు చాలతొందర కలుగును. అధిక వాచాలత్వము కల మంత్రసాని తెలివితక్కువదిగానుండి తన తెలివితక్కువ చేత వచ్చిన చిక్కులన్నియు వృథాగా చెప్పి మనస్సును కలతపరచును. ప్రతిపనిలోను చురుకులేక తడవులాడు మంత్రసానియును పనికిరాదు. ఇతర మంచిలక్షణము లెన్నియున్నను సమయమునకు కావలసిన వస్తువు చటుక్కున తెచ్చియిచ్చు చురుకుతనము లేనియెడల అవియెందుకును కార్యకారికానేరదు. అటువంటిదానికి బుద్ధిస్థిరముగానే యుండదు. ఒకటి చెప్పిన మరియొకటి అనుకొని యింకొకటి చేయుచుండును. స్పష్టముగా చెప్పినను దానికి బోధపడదు. ప్రతివిషయములోను పోట్లాడుస్వభావముగలది మంత్రసానితనమునకు పనికిరాదు. కొందరు త్రాగుబోతుమనుష్యులు మంత్రసానులమని వచ్చుచుందురు. అట్టివారలను చేర్చకూడదు. మంత్రసానిపని చేయునది మంచి నెమ్మదిగలదియును, స్వయముగా బిడ్డలను కని పెంచినదియును, మంచి శరీరారోగ్యము దార్ఢ్యమును గలదియును, గ్రుడ్డితనము, చెవుడు ఇటువంటి దోషము లేనియు లేనిదియును మృదువుగాను మెల్లగాను మాటాడునదియును, పిల్లలయందు ఆసక్తిగలదియును, శ్రమకుఓర్చి పనిచేయునదియును, మొద్దునిద్ర, గుఱ్ఱు ఇవిలేనిదియునుగా నుండవలెను. ఇంతేకాకుండ బహుపరిశుభ్రత కలదిగా నుండవలెను. బాలింతరాలికిగాని శిశువునకుగాని ఆకాలములో పరిశుభ్రతకంటె కావలసినది మరేమియు లేదు. మంత్రసానిపనికి వచ్చునది అన్నిపనులును స్వయముగా చేయునదిగా నుండవలెను. కాని మరియొకరిచేత చేయించుచు తాను పైగా నుండునదిగా నుండకూడదు. మంత్రసానులుగా వచ్చువాండ్రు వైద్యవిషయములో తమకు అనుభవజ్ఞానము విశేషముగా గలదని చెప్పి బాలింతరాండ్రకు అదియునిదియు నిచ్చుచుందురు. అంతేకాక

తమమనస్స్వతంత్రత్వముచేత వైద్యునిమాటకూడ లక్ష్యముచేయక తమకు తోచిన విధమున చేయుచుందురు. అట్టిమంత్రసానులు తమఅశక్తిదుర్జనత్వములచేత ప్రాణాపాయము కలుగ చేయుదురు గావున అట్టివాండ్రను చేర్చకూడదు. మంత్రసాని వైద్యునితో చెప్పకుండ లేశమాత్రమైనను ఏ యౌషధమును బాలింతరాలికి గాని శిశువునకు గాని యియ్యకూడదు. మంచి తెలిసినవైద్యుని ఏర్పరుచుకొని ప్రతివిషయములోను అతని యాలోచన ప్రకారము నడుచుచుండవలెను గాని స్వబుద్ధిచేత నేమియు చేయకూడదు. మంత్రసాని ఒకవారము పదిదినములలో ప్రసవ సమయము తటస్థించుననగా వచ్చి సర్వదా యింటిలో నేయుండవలెను. తత్కాలమునకు దానికొరకు పరుగెత్తుట అసంభావితమును అనుపయోగమును అయినపని. వారముదినములకు ప్రసవమగుననగా ప్రతిదినమును ప్రసవగృహము మంచము కావలసిన యితర సంభారములు అన్నియు జాగ్రత్తపరచి చూచుచుండవలెను.

ప్రసవమయిన తరువాత నడికట్టు కట్టునట్టిక్రమము మంత్రసానులకు బాగుగా తెలిసియుండవలెను. అందుకు కొంత తెలివియును కొంత అనుభవమునుకూడ నుండవలెను. ఈకట్టువలన ప్రసవించిన స్త్రీలకు బలము సుఖము లాభముకూడ కలుగును. కట్టుక్రమము మంత్రసానులకు తెలియనియెడల వైద్యునివలన నేర్చుకొనవలసియుండును. ఈవిధమయిన కట్టుయుక్తముగా ప్రసవించిన వెంటనే సరేకదా ప్రతిదినమును సాయంకాలమున నుదయమునను మూడువారములవరకైనను కట్టుచుండిన యెడల కడుపులు క్రిందికి వ్రేలాడుచుండుట మొదలగు అవలక్షణము లేమియు సంభవించవు.

మంత్రసాని చేయవలసిన పనులలో మరికొన్నిటి నిక్కడ వివరించవలసియున్నది. అవేవనగా, ౧ ప్రసవగృహమును బహుశుభ్రముగాను, మనోహరముగాను, సువాయుప్రసారము కలదిగాను ఉంచుట. ౨ వస్త్రములు గుడ్డలు మాసిన వెనుక మూలలను మంచముక్రిందను అక్కడను ఇక్కడను ఉంచక ఉతుకుటకవతల పడవేయుచుండుట. ౩ అనావశ్యకమయిన పాత్రాది గృహోపకరణము లేవియును ఆయింటిలోనుంచకుండుట. ౪ శీతకాలమయినయెడల కుంపటిలో నిప్పులు సర్వదా ఉంచి గృహము వెచ్చగానుండునట్లు చేయుచుండుట. ౫ చిన్నపిల్లలు ఆలోపలికివచ్చి అల్లరిచేయకుండ జాగ్రత్తవహించుట. ౬ తల్లి సుఖముగా నిద్రించునట్లు శిశువును తాను సర్వదా కనిపెట్టిచూచుకొనుచుండుట. ఈపనులుగాక మంత్రసానిముఖ్యముగా చేయవలసినపని మరియొకటిగలదు. అదేమనగా ప్రసవించుటతో సంబంధము గలిగిన యోనిద్వారమును ప్రతిదినమును ఉదయాస్తమయములను గోరువెచ్చనినీళ్ళతో శుభ్రముగా కడుగుచుండవలెను. వైద్యుని కావశ్యకమని తోచి చెప్పిన

యెడల అందుకుతగిన పిచకారీతో నీళ్ళుకొట్టి శుభ్రపరుచుచుండవలెను. ఇట్లు చేయుటవలన శైత్యము చేయును అను తెలివితక్కువమాటలాడు మంత్రసానుల వాక్యముల నెంతమాత్రమును విశ్వసించకూడదు. అటువంటి మంత్రసానులను మరొకసారి పిలువనే కూడదు. ఈప్రక్షాళనము విశేషకాలము అక్కరలేదు. రెండు మూడువారములుమాత్రము ప్రతిదినమును రెండుసార్లు ఆట్టేసేపు చేయక బహు శీఘ్రముగా జరిగించి వెంటనే పొడివస్త్రములతో తుడిచివేయుచుండుట అత్యావశ్యకమయినపని.

మంత్రసాని స్వతంత్రించి వైద్యుని యాలోచనలేనిది యేమియును తల్లికిగాని శిశువునకుగాని యిచ్చుటగాని చేయుటగాని యెంతమాత్రమును కూడదు. పైని చెప్పిన రీతిదిగాని లేక మరియొకరీతి అయినది (Enema apparatus) గాని పిచకారీని గాని సిద్ధముగా తనయొద్దనుంచుకొనవలెను. తల్లియొక్క మనస్సునకు ఇబ్బందికలుగు ప్రస్తావనలు చెప్పుటగాని ఆమెయొక్క నిద్రకు భంగము కలుగచేయునట్లు ధ్వనిచేయుటగాని కూడదు. ప్రసవించుచు ఆవేదనపడుచున్నపుడు తనకు తెలియనిది వైద్యుని అడిగి తెలిసికొననిది ఇక యెంతో అలస్యము లేదు; వృథా హెచ్చరికలు చేయకూడదు. ఆసమయమందు నిజము చెప్పుట శ్రేయము. ఇన్నిలక్షణములు, జాగ్రత్త, తెలివిగలవారలనే మంత్రసానులనుగా కుదుర్చుకొనవలెను. ఇటువంటి సంపూర్ణలక్షణములుగలవాండ్రు దొరుకుదురా అని అడుగుదురేమో. అందుకొరకు ప్రయత్నము చేసినయెడల దొరకవచ్చును. అట్టివాండ్ర ఆవసరము అందరికిని కలుగునది గనుక కొందరికి ఆపని బాగుగా నేర్పించినయెడల చాల ఉపయోగముగా నుండగలదు. వారిపనిలో నేమాత్రము స్వల్పలోపములున్నను తల్లికిని శిశువునకునుకూడ ప్రాణాపాయము తెచ్చునది అగుటచేత మంత్రసాని విషయమయి యెంత ప్రయత్నము చేసి యెంత శ్రమపడి అయినను అనుకూలమయిన దానిని సంపాదించుట పరమావశ్యకమని అందరికిని స్పష్టముగా తెలియదగిన సంగతియే.

ప్రసవసమయము తటస్థించినప్పుడు అన్నివస్తువులు సిద్ధముగా నుంచుకొనవలెను. వస్త్రములు, కంబళ్ళు, మొదలయిన వన్నియును బాగుగా నెండించి జాగ్రతపరచి యుంచుకొనవలెను. తగినమంత్రసానిని పిలిపించి యింట నుంచవలెను. ఆవశ్యకమైనయెడల రావలసియుండునని వైద్యునికిని వర్తమానము పంపియుంచవలెను. గదిబాగుచేసి పరిశుభ్రముగా నుంచవలెను. ప్రసవించబోవు స్త్రీ మిక్కిలి ధైర్యముగాను సంతోషముగానుండవలెను. తాను తొమ్మిదిమాసములనుండి పడుచున్న శ్రమకు నేడు విముక్తి కలుగుననియు అకలుగుటలో తానొక శిశువునకు తల్లినగుదుననియు తనజన్మమునకు సంతోషకరమయిన ఆశిశువుయొక్క రోదనము తాను విందుననియు సంసిద్ధురాలై

యుండవలెను.

చతుర్థాధ్యాయము.

ప్రథమ ప్రసవము—అనగా మొదటికాన్పు.

తరువాత వచ్చుకాన్పులకంటె మొదటికాన్పు తరుచుగా చాలసేపు ఉండు నదియును అత్యంతము ఆయాసకరమయినదియును అయియున్నది. కావున ప్రసవ వేదన విషయమయి యీ దిగువ నుదాహరింపబడిన యంశములను జ్ఞాపకముంచు కొని అటుల జరిగించుటవలన గలుగులాభములను పొందుటకు స్త్రీలకందరికిని ప్రత్యేకించి తెలియజేయుచున్నాను.

ఇకనొకటిరెండుదినములలో నొప్పులారంభమగుననగా గర్భములోని శిశువు క్రిందిభాగమునకు వచ్చియుండును. అందుచేత గర్భిణీస్త్రీలకు అదివరకున్న భారము చాలమట్టుకుతగ్గి మిక్కిలి సులువుగాను సంతోషముగాను తిరుగుటకు మరింతచులక నగాను ఉండును. ఊపిరి సులభముగా విడుచుటకేమి, కావలసిన వస్త్రవులను స్వయముగా జాగ్రత్తచేసికొనుటకేమి విశేషోల్లాసము కలిగియుండును. తెలివిగల స్త్రీలకు ఇట్టిస్థితినిబట్టి ఇకకొంచెముసేపటికి ప్రసవారంభమగుననికూడతోచును. ఇట్లుతరుచుగా నందరికిని కలుగునదే; గాని యెక్కడనో ఒకానొకస్త్రీకిమాత్రము కలుగదు.

ఇకను ప్రసవించుననగా ఈరీతిగా సులువు కలుగజేయుగర్భచలనముఅనగా శిశువు క్రిందిభాగమునకు వచ్చియుండుట, కొందరికి కొన్నిదినములకును, కొందరికి అవ్యవధిగా కొన్నిగంటలకును ముందుగాకలుగును. కాబట్టి ప్రసవచిహ్నాలలో ఈగర్భగళితమే ప్రధానప్రథమచిహ్నాగా నెంచుకొనవలెను. దీనివలన భారముతగ్గి సులువుగానుండుటచేత సుఖముగానున్నను గర్భము మూత్రకోశముపైని మోసియుం డును గనుక లఘుశంకకు తరుచుగా బోవలసియుండు బాధయొకటి తటస్థించును. కాబట్టి ఇంతనుబట్టికూడ ప్రసవవేదన సమీపించుచున్నదని గ్రహింపవచ్చును.

ఈసమయమందే గర్భద్వారమందును పైభాగమందును కూడ విశేషముగ ద్రవము కలుగును. తరువాత కొంచెము నొప్పిపెట్టి తీగెబయలువెడలును.—ఈతీగె యనునది గర్భిణికాలమందు గర్భద్వారమును గట్టిగామూసియుంచిన యొకజిగురు సీలయని చెప్పదగినదైయున్నది. ఈతీగెతో రక్తజీరకూడ కనబడును. తీగెవచ్చు టకు ప్రారంభించగానే ప్రసవమునకు ఉన్ముఖమయినదని నిశ్చయించవచ్చును. ప్రసవచిహ్నములలో ప్రథమములో కనబడువానిలో, తరుచు లఘుశంకకుపోవ తె

పని యుండుట యొకటిగానే చవలెను.

క్రమముగా, కోతనొప్పులని చెప్పదగినవి ఆరంభమగును. ఇవి ఒకసారి రెండుగంటలు తాళియు మరియొకప్పుడు గంట గంటకును లేక అరగంట వ్యవధానముగాను వచ్చును. ఈనొప్పులు ఆరంభమయినతరువాత కొంచెము చలియును వణకును వచ్చును. అది క్రమముగా ప్రసవమగుచుండుటకు సూచనయేగాని యొకజబ్బుగాదు. చలియును వణకును ఎంతవిశేషముగా నున్నను శరీరమువాత్రము వేడిగాను చెమటపోయుచును ఉండునుగాని చల్లపడదు. చలియును వడకును ఉన్నదని చెప్పి లోపలికి ఏమియు పుచ్చుకొనగూడదు. కావలసినయెడల ఒకటిరెండు దుప్పట్లుకప్పుకొనవచ్చును. మరలవిశేషముగా వేడికలుగచేసినయెడల నీరసమును ప్రసవమునకు అలస్యమును చేయునుగనుక పైగాకప్పినదుప్పట్లు క్రమముగా తీసివేయవలెను. ప్రసవసమయములో కొందరికి వమనము వెళ్ళిపోవునట్లుండును. మరికొందరికి వాంతిఆగుటయునుగలదు. అలాగునసున్న యెడల అదిమంచిదే కాని జబ్బుగాదు. సుఖప్రసవమునకు సూచనఅనికూడ కొందరందురు. దీనికిని ఏమియు చికిత్సచేయనక్కరలేదు. ఆసమయములో నేదైనను లోపలికిచ్చినయెడల మరికొంత కష్టమేకాని లాభమేమియు లేదు.

పైనిచెప్పిన యీకోతనొప్పులనునవి క్రమముగా విశేషించి సమానవ్యవధిగాను వెంటవెంటనేయును వచ్చుచుండును. ఈ అవస్థలో కొందరు తెలివితక్కువ మంత్రసానులును స్త్రీలునుతమకేమీ తెలియుననియు అనుభవజ్ఞులమనియు గర్వముతో గర్భమును క్రిందికిఅదిమినయెడల బాధతగ్గునని తెలివితక్కువయాలోచన చెప్పుచుందురు. ఆప్రకారము అదిమినయెడల ప్రసవము మరింత ఆలస్యమగుటకును బాధయెక్కువగుటకును కారణమగును గాని లాభమేమియును లేదు. ఇంకనుఆలాగున చేయుటకంటె ఆసమయములో పరుండియుండక మంచముమీదినుండి లేచి కొంచెము నడిచినను కూరుచుండియున్నను చాలమంచిది. ఈయవస్థలోనే కాదు. పెట్టుమీద సహజమైన రీతిని ప్రసవించుచుండగా నెప్పుడును, సులభముగా ప్రసవింపచేయుదుమని చెప్పి మంత్రసానులుగాని యితరులుగాని ప్రసవించు స్త్రీలను ఏమియు చేయగూడదు. వారికి ఏవిధమయిన తొందరయును ఇయ్యకూడదు. ఆలాగున చేయవలెను, ఈలాగున చేయవలెను, అని వారికి నావశ్యకమయిన ఆలోచనలేమియు చెప్పకూడదు. మంత్రసానియు ముఖ్యమయిన మరియొకరిద్దరును సమీపములో మాత్రము ఉండవలెను. ఎందుకైనను అవసరమని తోచినయెడల వర్తమానము పంపబడుననని వైద్యునికి తెలియచేసియుండవచ్చును. భర్తగాని పిల్లరజనముగాని ఉండకూడదు.

కోతనొప్పులు కలిగినతరువాత కొంతసేపటికి త్రోపుడు నొప్పులని చెప్పదగి

నవి ఆరంభమగును. ఇవి ఆరంభమయిన తరువాత శరీరము మరింత వేడిగాను చెమటపట్టుచును ఉండును. ఈనొప్పులే నిజమయిన ప్రసవవేదన అని చెప్పతగినవి. ఇవి వెన్నులోను తొడలలోను కలుగును. ఇవిఒకసారివచ్చి క్రమముగా హెచ్చి యేలాగున హెచ్చినవో ఆలాగుననే తగ్గి కొంతసేపటికి మరలవచ్చును, అటుతరువాత అంతకంటె వేగముగావచ్చును. ఈరీతిగా ఒకక్రమమును అనుసరించవచ్చుచుండును. ఈఅవస్థలో కలుగుబాధను స్త్రీయూర్చుచుండునుగాని కొత్తనొప్పులువచ్చుచున్న అవస్థలోవలె కేకలు వేయదు.

ప్రసవించుటకు సహాయము చేయుదుమని చెప్పి యేమియును చేయకూడదను విషయమయి యిచ్చట కొంచెము వ్రాయవలసియున్నది. ప్రసవించుట అనునది స్త్రీలకు స్వభావసిద్ధముగా అగుకార్యము గాని మనుష్య సహాయముచేత కాదగినదికాదు. గనుక అందుకు సహాయము చేయుదుమని చెప్పుమాట వెఱ్ఱిమాటగానున్నది. అంతేకాకుండ సహాయము చేయుదుమని చేయు పనులవల్ల ప్రసవము సులభముగా నగుటకుబదులుగా మరింత కష్టముగాను ఆలస్యముగాను అగును. కాబట్టిసహాయమనునదిఅనావశ్యకమగుటయేకాక హానికరముకూడనగును. అసమయములోనున్న బాధనుబట్టివైద్యుడుగాని మరెవరైననుగాని యేలాగైనను బాధ తగ్గించగలసాధనము చేయగలరేమో అని ప్రసవస్త్రీలును, ఏమయినను చేసి బాధతగ్గించెదమని అల్పజ్ఞులైనమంత్రసానులునువైద్యులుమొదలగువారును ఊహించుచుందురుగాని అదిగొప్పపొరబాటు ఊహ గనుక సహజరీతిని అగుప్రసవములలో లేనిపోనిపనులు చేయకూడదను సంగతి అందరును బాగుగజ్ఞాపకముంచుకొనవలెను. ప్రసవమునకు ఏమయినను వ్యతిరేక లక్షణములు అనగా మొట్టమొదటనే నీరువచ్చుట నొప్పి లేకపోవుట ఇట్టివి తటస్థమయిన యెడల వైద్యుడు ముఖ్యముగా ఉండి శిశువు ఏలాగున బయలుపడునో కనిపెట్టి పనిచేయవలసిన యావశ్యకముండునుగాని సహజముగా ప్రసవమగుచున్నయెడల నెవరును ఏమియు చేయనక్కరలేదు. ఈవిషయమై యింకొకసంగతి జ్ఞాపకము ఉంచుకొనినయెడల నేను చెప్పినది నిజమేయని తోచవచ్చును. ఏమనగా గర్భోత్పత్తి అయినది మొదలుకొని శిశువు తల్లిగర్భములో వృద్ధిపొందుటకు తగినయుపాయముచేసిన మహాశక్తిగల భగవంతుడు శిశువుబయలు వెడలునట్లుచేయుటకు సమర్థుడు కాడా? భగవంతునికి అల్పజ్ఞులైన మనుష్యుల యొక్క సహాయము కావలెనా? శరీరములో జీర్ణకోశము శ్వాసకోశము మొదలైన కోశములయొక్క స్వభావసిద్ధమయినపనులకు మనుష్యులయొక్క సహాయమేమయినను కావలసివచ్చుచున్నదా? పశుపక్ష్యాది జంతువుల ప్రసవమునకేసహాయమైనను కావలసివచ్చుచున్నదా? వీనికి మనుష్యసహాయము కావలెనని తలచుట యెంత

తెలివితక్కువో భగవంతునిమహిమా విశేషమును కనపర్చెడు సహజసుఖ ప్రసవ కార్యమునకు సహాయము కావలెనని తలచుటయును దానికంటె ఎక్కువ తెలివి తక్కువగా భావించవలెను. శిశువు గర్భమునుండి వెలుపలకు వచ్చుటకు ముట్ట మొదట ఆయాకోశములయొక్క ద్వారములు పెద్దవి అగుటయు, అందుకొరకు చుట్టుప్రక్కలనున్న మలమూత్రకోశములు జఠరము వీనిలోని పదార్థములను వెలుప రించి వానిని వట్టివిగాజేసి మరింతచోటు కలుగచేయుటయు, ద్వారము పెద్దదైన తరువాత శిశువు క్రమక్రమముగా క్రిందికివచ్చునట్లు చేయుటయు, మధ్యమధ్య విశ్రాంతి కలుగచేయుటయు ఇవన్నియు సర్వశక్తిగల భగవంతుడు ఏర్పాటుచేసిన పద్ధతులయియుండగా అవిక్రమముగా జరుగనియ్యక తమస్వల్పబుద్ధితో అందుకు అభ్యంతరము కలుగులాగున నేమిచేసినను అది మిక్కిలి తెలివితక్కువపనియని యును అపాయకరమనియును చెప్పుటకు ఎంతమాత్రమును సందేహము లేదు. విశేష కార్యముకొరకు భగవన్నియమితమయిన నొప్పులను తగ్గించుటకు వైద్యుడుగాని, మంత్రసానిగాని, స్త్రీస్వయముగాగాని చేయునే ప్రయత్నమును కార్యకారికానే రదు సరేకద వానిని మరింతహెచ్చుచేయునను నంశము బాగుగా జ్ఞాపకముంచు కొనవలసినదని ఒకటి, రెండు, మూడుసార్లు చెప్పదగిన విషయము. మరియు అట్టి ప్రయత్నములు పిమ్మట చాలజబ్బులకు కారణమగును గనుక ఇందునుగూర్చి యింతదూరము వ్రాయవలసివచ్చినది.

ప్రసవించుటకు సహాయము చేయకూడదనియును, అవశ్యకము లేదనియును వ్రాసినపైయంశమంతయు సహజముగాను యథాక్రమముగాను అగుచున్న ప్రసవ ములవిషయము. కొన్నిసమయములలో దైవవశముచేత ప్రసవముక్రమమునననుసరించి యుండదు. అట్టివైపరీత్యములు తటస్థించినప్పుడు వైద్యసహాయము అవశ్యముగ కావలసియుండును. అట్టిసహాయము అతిశీఘ్రముగ పొందవలసియుండును. ఆసమ యములో ఒక్కొకక్షణము ఒక్కొక లక్షవరహాల విలువగలదని చెప్పవచ్చును. వైద్యుడు మిక్కిలి నెమ్మదిగలవాడును ధైర్యస్థైర్యములుగలవాడును సూక్ష్మగ్రహణ సామర్థ్యము గలవాడును అనుభవముగలవాడును నేర్పుగలవాడును పనిలోచురుకు గలవాడును అయియుండవలెను. క్రమానుసార ప్రసవములలో వైద్యునిపనియెంత లేదో క్రమముతప్పి వచ్చినపుడు అతనిపని అంతయుండును. ఇట్టియసాధారణ విష యములలో ఎట్టిస్థితిలో నేమేమి యేలాగున చేయవలసినదియు మంత్రసాని శాస్త్ర ములో సవిస్తరముగా వివరించబడియుండును. గనుక, అందునుగూర్చి యిచ్చట వ్రాయనక్కరలేదు. [సశేషము.]

 హుండి - రామారావు.

సూర్యశతకము. (౩౮-వ-పుట శేషము.)

స్ర॥ మత్వాన్యాన్పార్శ్వతో౽శ్వాన్ స్ఫటికమణిభువ ద్దృష్టదేహాప్రవంశీ,
వ్యస్తైహస్యస్తసంధ్యే యమితివృతుపదా పద్మరాగోపలేషు।
సాదృశ్యాదృశ్యమూర్తి ర్మరకతకటకే క్లిష్టసూతానుమేరో।
ర్మార్గన్యావృత్తిలబ్ధ ద్రుతగతిరవతా ద్భ్రాంతిఖిన్నా వాహావలిర్వః॥ ౪౬॥

మ॥ ప్రతిబింబమ్ములు గన్పడం, బలుగురాపట్ల న్పరాశ్వమ్ములన్।
మతితోఁ బ్రక్కలఁబాయుచు, న్బదిపగ ల్మాణిక్యములన్నది సం।
జతలంపొంది నడన్న డవ్వడుచుఁ, బచ్చల్గల్గుచోఁ గానరా।
కలిఖిన్నుండుగ యంత, పర్వులిడు సూర్యాశ్వమ్ములో మున్నిముల్॥ ౪౬॥

స్ర॥ హేలాలోలం వహంతీ విషధరదమన స్యాగ్రజే నావకృష్టా।
స్వర్వాహిన్యాస్సుదూరం జనితజవజయా స్యందనస్య స్యదేన।
నిర్వ్యూఢంతాయమానే హరితమణినిజ స్నిగ్ధఫేనాహితశ్రీ।
ర్వత్రేయాంస్యర్వపక్ష్యా శ్మితయుతయమునే తాపరాతాపసేవః॥ ౪౭॥

మ॥ ద్యునదిన్మీఱుచు స్యందనప్రునడి, హేలోద్రిక్తత న్బాలు, నా।
గనుదగ్రో న్నఖలు పట్టలాగ, నైఋయంగా నచ్చపుంబచ్చడా।
ల్లుఁకటా నురుప్వల నందమొంది, పరయా గాళింది నానోవ్వతా।
పనవాహావళి, మీయమంగళముల న్భంగంబు నొందించుతన్॥ ౪౭॥

స్ర॥ మార్గోపాంతే సుమేరో ర్నువతికృతనతా నాకధామ్నాం నికాయే।
ర్తీక్ష్యైప్రీడావతీనాం ప్రతికృహరముఖం కింనరీణాం ముఖాని।
సూతేసూయత్యపీష జ్జడగలితవహతాం కంధరాగ్రై ర్వలద్భి।
ర్వాహానాం వ్యస్యతాద్వ స్సమమసమహరే ర్హ్రేషితం కల్మషాణి॥ ౪౮॥

మ॥ సురబృంద మ్మమరాద్రిదారి దరులజ్ఞోతల్మతుల్సేయఁ, గం।
దరవక్త్రింబుల హ్రీమదశ్వ ముఖకాంతావక్త్రము ల్బాచి, తే।
సరిన న్సారథి, ద్రిప్పుచు న్మెడల సేమన్మందతం బాలువా।
సరకృద్వాజిబు లీయఘమ్ములు సమున్సారించు నుద్వృత్తగన్॥ ౪౮॥

---

౪౬. పలుగురాపట్లు=స్ఫటికభూములు. మాణిక్య=కెంపులు. యంత=సారథి.

౪౭. స్యందన=రథము, ప్రవహించుటు. నాగ......ద్భ్రుడు. (కాళీయమర్దనునికి) కృష్ణునికి, గరుడునికి అన్న=(బలరాముఁడు, అనూరుఁడు.) పర=రెండవ. కాళింది=యమున. తాపన=సూర్యునిది, సూర్యునికూతురు.

౪౮. జోతలు=మొక్కులు. హ్రీ......వక్త్రములు=సిగ్గుపడు కిన్నరస్త్రీల మొగములను.

స్ర॥ ధున్వంతో నీరదాళీ ర్నిజరుచిహరితాః పార్శ్వయోః పక్షతుల్యా।
స్తాలాత్తానైఃఖలీనైః ఖచితముఖరుచ శ్చ్యోతతాలోహితేన।
ఉడ్డీయేవ ప్రజంతో వియతి జవవశా దర్కవాహాః క్రియాసుః।
క్షేమం హేమాద్రిహృద్య ద్రుమశిఖరశిర శ్శ్రేణిశాఖాశుకాభాః॥ ౪౯॥

చ॥ స్వరుచిహరిద్ఘనాళు లిరుప్రక్కల తెక్కలువోలె నాడ, ను।
త్త్వరఁజనుచు న్దివి న్నెగసె, రౌఁజలవెల్కలఁ గళ్ళెముల్పడన్।
తురదస్పృగాస్యకాంతుల శుకంబులు నాఁగ నగాద్రిశృంగ సుం।
దరతరులం బెలంగు నినుతత్తుని ముల్భవ దిష్టదంబులా॥ ౪౯॥

ఇత్యశ్వవర్ణనమ్.

అనూరువర్ణనమ్.

స్ర॥ ప్రాతశ్శైలాగ్రరంగే రజనియవనికా పాయసంలక్ష్యలక్ష్మీ।
ర్వ్యక్తీకృత్యాపూర్వపుష్పాం జలిముడునికరం సూత్రధారాయమాణః।
యామేష్వంకేష్వివాహ్నః కృతరుచిషు చతు ర్ష్వేవలబ్ధప్రతిష్ఠా।
మవ్యాత్ప్రస్తావయన్వో జగదవనమహా నాటికాం సూర్యసూతః॥ ౫౦॥

చ॥ ఉదయధరాగ్రరంగమున నాయ్యనరే తెరయెత్తఁగాననై,।
ముదమునఁ జుక్కలన్విరుల పూర్వతనంజలిఁ జల్లి సూత్రధా।
రదశఁబగంటినాల్గు ప్రహరంబుల నంకములన్వలె న్రుచి।
ప్రద, జనమోదనాటిక, నొరంకొను గాశ్యపి మిమ్ముఁగాచెడున్॥ ౫౦॥

స్ర॥ ఆక్రాంత్యా వాహ్యమానం పశుమివహరిణా వాహకో గ్ర్యోహరీణాం।
ఘాన్వ్యంతం పశుపాతా జ్జగతి సమరుచి స్సర్వకర్త్రైకసాక్షీ।
శక్రంనేత్రశ్రుతీనా మపజయతివయో జ్యేష్ఠభావే సమేపి।
స్థేమ్నాం ధామ్నాంనిధిర్య స్సభవతఘునుదే నూతనస్త్వానూరుః॥ ౫౧।

చ॥ హరులకు నాయకాగ్ర్యుఁడు, సమాభిరుచిప్రవి, సర్వసాక్షి, యే।
యరుణుఁడు, దుల్యమైనను వయోధికభావము, గోవుఁబోలెఁ దై।

---

౪౯. స్వ......నాళులు= గుఱ్ఱముల పచ్చరంగు సంక్రమించిన మేఘపఙ్క్తులు. గళ్ళెములు వెల్కులఁబడగా. తుర......తుల=స్రవించు నెత్తురుగలచెంగముల యారుణ్యముచే. తరులన్=చెట్లయందు.

౫౦. ధర=పర్వతముయొక్క. అపూర్వతన్=క్రొత్తఁదనముతో. ప్రహర=జాము. రుచి=వెలుఁగు, ఆనందము. దొరంకొను=ఆరంభించు. కాశ్యపి=అనూరుఁడు.

హరినడిపింపఁ, బక్షముల నార్చుచు, దృక్ఛ్రుతిబద్ధమత్సరుల్।
గరుడుని నోర్చు, ధామనిధి నవ్యయుఁడౌమీ యఘమాతఁ దేర్చెడున్॥ ౫౧॥

స్ర॥ దత్తార్ఘైర్దూరనమ్రైర్వియతి వినయతో వీక్షితస్సిద్ధసార్థై।
స్సానాథ్యంసారథిర్వ స్సదశశతరుచే స్సాతిరేకం కరోతు।
ఆపీయప్రాతరేవ ప్రతతహిమపయ స్స్యందినీ రిందుభాసా।
ర్యఃకాష్ఠాదీపనోఽగ్రే జడిత ఇవభృశం సేవతే పృష్ఠతోర్కమ్॥ ౫౨॥

మ॥ వినతుల్దక్షన, నర్పితార్ఘ్యశ్రేణి, దివిన్వీక్షింప సిద్ధౌఘముల్।
ఘననీహార కణస్రుతీందుకరసంఘంబాని, శీతార్తుఁడో।
యనఁ, బృష్ఠంబున నర్కుఁగొల్చు, మును గాష్ఠాదీపనుండేతఁడా।
యినసూతుండనఁగించు గావుత భవచ్ఛ్రేనత్వము స్వేకువన్॥ ౫౨॥

స్ర॥ ముంచన్రశ్మీన్దినాదౌ, దినగమసమయే సంహరంశ్చస్వతంత్ర,।
శ్రోత్రప్రఖ్యాతవీర్యో, వియతిహరిపదా క్రాంతిబద్ధాభియోగః।
కాలోత్కర్షాల్లఘుత్వం ప్రసభమధిపతౌ యోజయన్యో ద్విజానాం।
సేవాప్రీతేఃపూష్ణా స్వసమషవకృత త్రాస్రయతాం సోరుణోవః॥ ౫౩॥

మ॥ విడునాస్థ న్గగనంబునన్ హరిపదాక్రాంతి న్గనున్, రశ్ములన్।
విడువ న్వేకువ, సంజసంహృతి, స్వతంత్రించున్, వడిన్ లాఘవం।

---

౫౧. హరులకు= గుఱ్ఱములకు. సమా......ప్రతి= లక్ష్మినిచ్చు ప్రకాశము, సమత్వాభిలాషము, తప్పనివాఁడు. వయః=ఈడు, పక్షి. అధికభావము=పెద్దతనము, దొరతనము. గోవు=ఎద్దు. పక్షములనార్చు=తనవారిని బాగుచేయు, వెక్కలాడించు, దృక్ఛ్రుత్సరుల్=(వినుచూడ్కులు) పాములయందుఁ దిరమగు పగగలవాఁడు, కన్నులకుఁ జెవులకు నొప్పడు ద్వేషి. ఓర్చు=ఓడించు. ఏర్చు=కాల్చు.

౫౨ వినతులు=మ్రొక్కినవారు. ఘన......సంఘంబు=పెనుమంచు బిందువులు రాలుచు చంద్రకిరణములగుమిని. మును=ముందు. కాష్ఠ+ఆదీపనుఁడు=కట్టెలఁ బాగుగ మండించువాఁడు, (కాష్ఠా) దిక్కును జక్కగ మెఱయించువాఁడు. భవచ్ఛ్రేనత్వమున్=మీదిక్కు కలిమిని.

౫౩. హరిపదాక్రాంతిన్= అనూరుఁడు, గుఱ్ఱముల కాలినడకను, సూర్యుఁడు స్థిరరాశి సంక్రమణప్రాప్తిని, లేక, సింహరాశి (స్వస్థాన) ప్రాప్తిని. రశ్ములు=త్రాళ్ళు, కిరణములు. సంజన్=సాయంకాలమున. సంహృతిన్=త్రాళ్ళు బిగలాగుట, (కిరణములు) మరలించుటయందును. లాఘవంబు=చిన్నతనము, తేలి

విధువేలా ఘనతన్ద్విజేశునకు, వీర్యోద్యత్స్వతస్తోత్రప్రౌఢే।
దెదుఁ బోల్చెం దను మెచ్చి ప్రార్థన గ్రహాధీశ్యంత మిన్మెప్పుడున్॥ ౫౩॥

స్ర॥ శాతస్సాన్ద్రమాలతాయాః పరశురివ తమో రణ్యవహ్నేరివార్చిః।
ప్రాచ్యేవాగ్రే గృహీతుం గ్రహకుముదవనం ప్రాగుదస్తాగ్రహస్తః।
ఐక్యంభిందన్ద్వయోర్భూమ్యో రవధిరివవిధాతేవ విశ్వప్రబోధం।
వాహేనా వోపినేతా వ్యపనయతువిపన్నామధామాధిపస్య॥ ౫౪॥

మ॥ తిమిరారణ్య కృశానుకీలమొ, దృగ్భూదేశైక్యభిద్రత్నమో,।
తమియన్ దివసు త్రెంచు గొడ్డలియొ, బోధప్రష్టరో లోకపుం।
గుమికిం, బ్రాక్స్రుతి గాముల న్గ్రహముదము ల్గోయంగ మున్ జాచు హ।
స్తమొ, ధామాధిపయంత, యుష్మదఘశబ్దమ్ము ల్దొలంగించెడున్॥ ౫౪॥

స్ర॥ పౌరస్త్యస్తోయదర్తోః పవనఇవపతత్, పావకస్యేవ ధూమో,।
విశ్వస్యేవాదిసర్గః, ప్రణవఇవపరం పావనో వేదరాశేః।
సంధ్యానృత్తోత్సవేచ్ఛో శ్శివమదనరిపో ర్నాందినాందీనినాదః।
సౌరస్యాగ్రేసుఖం వో వితరతువినతా నందనఃస్యందనస్య॥ ౫౫॥

మ॥ పొగలాగగ్నికిఁ, దూర్పుగాలివలె మబ్బుంగారుకున్, బావనం।
బగు నోంకారము వోలికన్ శ్రుతికి, సంధ్యానర్తనాభ్యుద్యతా।
జగతీమహ్నానికి నందినాందిగతి, సూక్ష్మంబున్బలె సృష్టికి।
న్నగగుండాదిత్యుని తేరికిమ్ము గరుడాగ్రప్రోద్భవుం డిష్టముల్। ౫౫॥

త్వము. ద్విజేశునకున్ = గరుడునకు, చంద్రునకు. వేలాఘనతన్ = ఊడున పెద్దతనముచే, కాలాధిక్యముచే వీర్యద్య = శక్తిచే మెచ్చఁదగిన. స్వతః = తన యొక్క. తోత్ర = చబుకు. స్తోత్ర = పొగడికగలవాఁడు. ఏదెదుఁడ = రక్షించు గాక! తనన్ = సూర్యుని. గ్రహాధీశ్యంత = (గ్రహరాజు) సూర్యుని యొక్క సారధి.

౫౪. తమి = రాత్రి. ప్రాక్స్రుతి = తూర్పునంగన. గాములు = గ్రహములు. యుష్మ... ఘమ్ముల్ = మీపాపములను మాటలుసయితము.

౫౫. సంధ్యా......జహ్నానికి = సంజెయందలి తాండవమునకు సన్నద్ధుఁడైన (పినాకమను విల్లుగల) శివునకు. సూక్ష్మంబు = అపంచీకృతభూతములు. సృష్టికిన్ = స్థూలప్రపంచ నిర్మాణమునకు. అగ్రగుఁడు = ముందుభాగమును పొందు. గరు......ద్భవుండు = గరుడుని యన్న) అనూరుఁడు.

స్ర॥ పర్యాప్తం తప్తచామీకరకటకతటే శ్లిష్టశీతేతరాంశౌ।
ఆసీదత్స్యందనాశ్వానుకృతిమరకతే పద్మరాగాయమాణః।
యస్సోత్కర్షాం విభూషాం కురుత ఇవ కులక్ష్మాభృదీశస్య మేరో।
తేనాంస్యహ్నాయదూరం గమయతు సగురుః కాద్రవేయద్విషో వః॥ ౫౬॥

మ॥ కదుపేఁ త్రెంచితటంబు నెల్లెడల బాలార్కంబు గాఁగవి, యందారుడు ద్రాల్।
పదుకొండ్రి హయంబులో యనఁ దలిర్ప, న్నత్తు బల్గెంపులా।
గదరుం దాఁగుల భూభృదీశునకు శృంగారహారము గూర్చునా,।
నిదుమక్నిష్పది దప్పగానిడు భుజంగేద్ధిద్వ్ర్యగ్రజుం డెప్పుడున్॥ ౫౬॥

స్ర॥ నీత్వాశ్వాంతత్వ ప్తకత్వ్యే జనమివ నియమవశం వేత్రకల్పప్రతోదః।
స్తార్ణం ధ్వాంతస్య రాశావితరజనజితో త్సారితే దూరభాజి।
పూర్వం ప్రష్టోరథస్య క్షితిభృదధిపతీ న్దర్శయంస్త్రాయతాద్వః।
స్త్రైలోక్యాస్థానదానే ద్యుతిదివసపతేః ప్రాక్ప్రతీహారపాలః॥ ౫౭॥

మ॥ జగములాఁ గొలిచెఁ గొలువ్వాసంగ, దినరాజ్యస్వామి, తత్స్యందనా।
గ్రగుఁడన్ప్రాప్రతీహారి, సప్తహయ కక్ష్యల్పశ్యము ల్సేసి, వే।
త్రగతిం దోత్రము సంగ, నిర్జితర మర్త్యశ్రేణినాదూరగం।
బుగఁ బ్రాగ్దిశ్రిత భూభృదీశుఁడు భవన్నాద ప్రమందర్శ్యేదుఁగా॥ ౫౭॥

స్ర॥ పాతాళాశాస్త్రపాలా దరుణవరుణతో మార్గహీనః ప్రగ్రహార్థం।
త్యక్త్వాం కృష్ణస్య చక్రే జహిహినహిరథో యాతి మేనైకచక్రః।
యోక్తుం యుగ్యం కిమచ్చైశ్శ్రీవసమఖేలవ స్వత్త మంత్ర తశ్రేణీ।
క్షత్యక్త్రానాస్యేతి కశ్చి పశ్యతిదివరవి శ్యాస్తీయం సోవతాద్వః॥ ౫౮॥

మ॥ అపరాధీశుని చేతివో యరుణ రేలా ప్రగ్గముల్పట్టు, నా।
శపదంబోకము కృష్ణుచక్రము, విశిష్టం బేకచక్రత్వమే,।
ద్యుపవాహమ్మును బూన్ప నష్టముముగా రొఁబింపకం, బిట్లు మ।

౫౬. కులభూభృదీశునకున్ — మేరువను రాజవంశాధిపతికి. భుజం... గురుండు — (నాగరాజుల పగతుని) గరుడుని యన్న.

౫౭. దినరాజ్యస్వామి — పగళ్ళను సంస్థానమునకు దొర. ప్రాక్ప్రతీహారి — తూర్పున మొదటి ద్వారము కాపరి. సప్తహయకక్ష్యలు — ఏడుగుఱ్ఱములను నేడుపహరాలు. వేత్రగతిన్ = బెత్తమురీతి. ఇర్లు — చీఁకట్లు. ఇతరమర్త్యశ్రేణి — చిల్లర మంతివమూఁక. ప్రాగ్దిశ్రిత భూభృదీశుఁడు — ముందుచూపఁబడిన పెద్దకొండ లను మహారాజులు గలవాఁడు.

క్తపరేచ్ఛాఖిల పార్క్యయంత్రితుఁడు సూతగ్రేష్ఠుతిష్టంబిడుఁగా॥ ౫౮॥

స్ర॥ వజ్రిన్స్నాతంవికాసీ తుణకమలవనం భాసి, సోభాసివహ్నే।
తాతంనత్వాశ్వపార్శ్వం నయయమమహిషం, రాతుసాపీక్షితారః।
దృష్టింసించప్రచేతః, పవనభుజజవం విత్తపావేదితస్త్వం।
వందేశశ్వేతిజల్ప న్నితిదిశమథిహా స్వాతుపూష్ణోగ్రణీర్వః॥ ౫౯॥

మ॥ కనుదమ్ము ల్వికసించె వజ్రి, తొలఁగెన్గాంతు ల్శిఖీ, కాలవా
హనము న్వాజులప్రక్కకున్నదుపు మయ్యన్నైరృతీ, రాకాసి వీ
క్షణముయ్యె, న్గమ నాన్పు మోవరుణ, వేగంబాశుగా పొందు, సౌ
వినుతున్విత్తప శర్వ ద్రొక్కునె, ఖరత్విడ్యంత ప్రోచున్నిమ్ముఁగా॥ ౫౯॥

స్ర॥ సోమూర్ధ్నాభన్నవాంభశ్శ్రీమువివశవపు ర్భిన్నవనాప్యాస్యశోభీ।
పాన్థః పథ్యేతరాణి క్షపయతు భవతాంభాస్వతో గ్రే సరస్సః।
యస్సంశ్రిత్యత్రిలోకీ మటతిపటుతరై స్తప్యమానో మయూఖై।
రారాధారామరేఖా మివహరితమణి శ్యామలా మశ్వపఙ్క్తిమ్॥ ౬౦॥

చ॥ తెరువరిప్రొద్దుముందు పఱతేఁగడు పెల్లులఁగ్రాఁగి, యాసవోఁ।
బొరయక మూర్ఛ, మేనువశము న్విడకా, స్వయమెండకే గెడుఁగా।
హరితమణిన్ముతుల్గురియు నశ్వసమూహపు శేఁతతోఁటచాల్।
దొరకుట నేతఁడా, పదలు దూలెడు మీకతనిన్భజించుటఁగా॥ ౬౦॥

స్ర॥ సీదన్తో స్త ర్నిమజ్జ జ్జదఖురముసలా స్తైనకతేనాకనద్యాః।
స్యన్దమానాః కందరాళీః కనకశిఖరిణో మేఖలా సుస్థలన్తః।

---

౫౮. అప......చేతివి—(పడమటిదొర) వరుణుని హస్తమునందలివి. (గ్రక్కములు పట్టినేలా) విశిష్టంబు—అతిశయముగలది. ద్యుపవాహమ్ము= స్వర్గ రాజ గుఱ్ఱము. రోచింపకు—తలంపకు. మ క్త......యంత్రితుఁడు= ఇతరాపేక్షమాని యుండ అను రక్షించుసూర్యునిచే నియమింపఁబడిన.

౫౯. వజ్రీ—ఇంద్రా. శిఖీ—అగ్నీ. కాల—యమా. వాహనము—దున్నను. రాకాసీ—నిరృతీ. నాన్పుము—తడుపుము. ఆశుగా—వాయూ. వినుతుఁగా—వినుపించెదను. విత్తప—కుబేరా. శర్వ—శివా. ద్రొక్కు—దండము. ఖరత్విడ్యంత—వేఁడివెలుఁగు సారథి.

౬౦. తెరువరియేతఁడు—ఏపథికుఁడు. ప్రొద్దుముందు—సూర్యునెదుట. పొరయక మూర్ఛ—మూర్ఛిల్లక. హరిత...చాలు—మరకతరత్నకాంతులు భ్రమించు గుఱ్ఱములగుంపను లేఁదోఁటలవరుస.

దూరందూర్వాస్థలోత్కా మరకతదృషది స్థాస్నవోయన్న యాతాః।
పూష్ణోశ్వాః పూరయన్త్య స్తదవతు జవనై ర్ఘ్రాంకృతేనాగ్రగో వః॥ ౬౧॥

మ॥ చరణంబుల్దిగఁజాఱి మేలుగుహాలక౯, స్వర్వాహినీసైకతాం।
తరమజ్జన్ము సలక్షురాంచల జవత్వప్రాప్త ఖేదంబులై।
హరిదశ్మస్థలి, దూర్వలన్భ్రమముచే నర్కాశ్వము ల్నిల్వను।
త్త్వరఁ దోయించు నదల్చు నేతఁడది నింపన్ద్రాత మీకాతఁడౌ॥ ౬౧॥

ఇత్యనూరువర్ణనమ్.

అథ రథవర్ణనమ్.

స్ర॥ పీనోరఃప్రేరితాశ్వై శ్చరమఖురపుటాగ్రస్థితైః ప్రాతరద్రా।
వాదీర్ఘాంగై రుదస్తో హరిభిరపగతాసంగనిశ్శబ్ద చక్రః।
ఉత్తానానూరుమూర్ధ్నా వనతిహతభవ ద్వ్యప్రతీపప్రణామః।
ప్రాహ్ణేశ్రేయోవిధత్తాం సవితురవతర న్వ్యోమవీధీం రథో వః॥ ౬౨॥

మ॥ పెనుగా ల్గిట్టలయంచులన్నిలిచి ప్రాక్పృధ్వీధ్రమందశ్వముల్।
పెనుతోమ్ముల్విదుపన్మొగిళ్ళఁ దనుపుద్రెవ్వలన్నడున్నాచిరౌ।
త్తను, దొలెందును లేమిమూవయరి నుత్తానుం డనూరుండు మూ।
ర్ధనతిస్వంతగ మ్రొక్క వేగఁ జను తేర్సౌరమ్ము మిమ్మేలెడున్॥ ౬౨॥

స్ర॥ ధ్వాంతౌఘధ్వంసదీక్షా విధిగురువహతా ప్రాక్సహస్రంకరాణా।
మర్యమ్ణాయోగరీయః పదమతులముపాసీయతా ధ్యాసనేన।
సశ్రాంతానాం నితాంతం భరమివమరుతా మక్షమాణాంవిసోఢుం।
స్కంధాత్స్కంధంవ్రజన్వో వృజినవిహతయే భాస్వతస్స్యందనోస్తు॥ ౬౩॥

మ॥ కరసాహస్రము ధ్వాంతభంగ గురుదీక్షా బంధురంబౌట భా।
స్కరుఁ డెక్క న్వహియింపలే, కతిభరాక్రాంతి న్వడున్దస్సెన।

---

౬౧. స్వర్వా......ఖేదంబులై = మిన్నేటి యిసుకతిన్నెలఁ దిగఁబడు రోకళ్ళవంటి గిట్టలకొనల చుఱుకు లేమి నలసినవియై. హరిదశ్మస్థలి = ఆకుపచ్చరతనముల నేల. ఉత్త్వరన్ = అతివేగముచే. నింపన్ = పూరించుటకు. త్రాత = రక్షకుఁడు.

౬౨. గిట్ట = డెక్క. ప్రాక్పృథ్వీధ్రమందున్ = ఉదయాద్రిని. పెను = విశాలమైన. విదుపన్ = చెదరగొట్టఁగా. మొగిళ్ళన్ = మబ్బులను. తొలు = తగులుట. మూవయరిన్ = ధ్వనిలేని చక్రముతో. ఉత్తాన = వెల్కిలఁబడిన. మూర్ధనతిన్ = తలయొక్క (వెనుకకు) వంచుటచేత. వేగన్ = ప్రాతఃకాలమున. సౌర = సూర్యునిది.

స్వగుణాపూర్ణత సొంభళించెడు మరుత్స్కంధంబు వేరొండెదా।
యరదంబాపయి దావవారిదము మీకార్తిచ్ఛి దాపాదియా॥ ౬౩॥

స్ర॥ యోక్త్రీభూతాన్నిరస్య గ్రసితుమివపురో దందశూకాన్దధానః।
ద్వేధావ్యస్తాంబువాహావళివిహితబృహత్పక్షవిక్షేపశోభః।
సావిత్రస్స్యందనోసౌ నిరతిశయరయప్రీణితానూరురేనః।
క్షేపీయో యోగరుత్మాన్ నివహరతుహరిబ్ర్యాపిధేయప్రచారః॥ ౬౪॥

మ॥ హరివాంఛావశసంప్రచార మతిరంహఃప్రీణితానూరువున్।
స్తరణిస్యందనమేది యగ్రమున యోక్త్రీవ్యాళము ల్మ్రింగ నాఁ।
బరగం బాయలువట్ట మేఘవితతు ల్పతంబుల్లొప్ప వి।
ష్ణురథంబో యన మించునయ్యది కొలల్ శోధించి తూలించెడున్॥ ౬౪॥

స్ర॥ ఏకాహేనైవ దీర్ఘాం, త్రిభువనపదవీం లంఘయన్యో లఘీయాన్।
పృష్ఠే మేరోర్గరీయాన్ దలితమణిదృషత్ త్ర్యంపిపింపంశ్చరాంసి।
విశ్వస్యైవోపరిష్టాదపిచపునరథ ప్రాదివాస్త్రాద్రిమూర్ధ్ని।
బ్రధ్నస్యావ్యాత్సజాతో దురధిగమపరిస్పందనః స్యందనో వః॥ ౬౫॥

మ॥ సులువెంతేనొకనాట ముజ్జగముల న్సొంపారలంఘించుటన్।
బలువెంతే గనకాద్రిశృంగముల రత్నమ్ముల్నలంగించుటన్।
వెలయున్లోకముపైనా యస్తశిఖరోర్వీం దద్దయుం గ్రిందనో।
విలసిల్లున్ రవితేర మేయగతి దుర్విద్యల్తొలంగించెడున్॥ ౬౫॥

---

౬౩. కర...ప్రసము=వెలుఁగులను వేయి చేతులు. ధ్వాం......రంబు=చీఁకటి నడఁచుటయందు గొప్ప(బరువైన) నియమములో నొప్పునది. ఒప్పు=కలుగు. ఎద=ఏరథము. వేరొండదం మరుత్స్కంధము=(ఆవహాది సప్తవాయుస్కంధములలో నొకదానిని విడిచి) మఱియొకవాయువు (గణము) మూపున.

౬౪. ఏది. తరణిస్యందనము = ఏసూర్యరథము. విష్ణురథంబు = గరుడిదో యన. (హరి)...వారము=(గుఱ్ఱముల, విష్ణువుయొక్క) ఇచ్ఛకులోఁబడిన నడకగలది. అతి...అనూరువును = అతివేగముచే సంతసింపఁజేయఁబడిన (సారథి, అన్న) అరుణుఁడుగలదియు. అగ్ర......బరగన్ = ఎదుట (పగ్గములగు, పగ్గములవంటి) పాములుపట్టుకొనునట్లుగా. కొలలు=పాపములు.

౬౫. ఎంతేనిసులువు= లఘుతమము. ఎంతేఁ బలువు = అన్నిటికంటె గురుతమము. వెలయు...పైనా=(ఉదయము మొదలు) ప్రపంచమునకు మీఁదిదివరెను. అస్త......విలసిల్లున్ = అస్తాభిముఖ్యమున మిక్కిలిక్రిందిదివరెను. అమేయగతి= సులువుబలువుమీఁదిది, క్రిందిదియని నిర్ణయింపరాని నడకగలది. దుర్విద్యలు= భ్రమములు. [సశేషము.]

జంతుస్వభావచరిత్రము. (౩౬౬-వ పుట శేషము.)

కుక్క.

లోకములోని సమస్తజంతువులలోను కుక్క మనుష్యుని యెడల మిక్కిలి విశ్వాసముకలదియు మిక్కిలి యుపయుక్తమయినదియు నయియున్నది. ఇతరజంతువులు తమప్రయోజనము నపేక్షించి భయముచేత మనుష్యుని సేవచేయును. కుక్క మాత్రము స్వప్రయోజనమును జూచుకొనక తనదేహప్రాణములను రెంటిని యజమానుని కర్పించి సేవించును. కట్టువిప్పి యెప్పుడు గుఱ్ఱమును స్వేచ్ఛగా బయల విడువఁగానే యది యపరిమిత సంతోషమును గనఁబఱచును. కుక్కచేత నెంతో యెక్కువపని చేయించిపిడిచినను సంతోషించి తనదారినిపోక యది యజమానుని ననుసరించి వెంటఁబడును. దానికి యజమానునియొద్దనుండి యాతని సేవచేయుచున్నప్పటికంటె నెక్కువ సంతోషము మఱియెప్పుడునుండదు. కుక్కలలో ననేకజాతులుగలవు. నానాజాతుల కుక్కలు నానావిధకార్యముల కుపయోగపడును. వానిలోఁగొన్ని ముఖ్యములయిన జాతులనుగూర్చి మాత్రమిందుఁ గొంతవివరింపఁబడును.

కుక్కజాతిలోనెల్లను జోడంగికుక్క మిక్కిలి వేగముగా పరుగెత్తును. దాని కాళ్లు సన్నముగా పొడుగుగానుండును; రొమ్ము వెడల్పుగానుండును; మూతినిడుపై యంతకంతకు సన్నముగా మొనదేలి యుండును. జోడంగికుక్క రూపమీప్రక్క పటమువలనఁ దెలియవచ్చును. ఇది లేడికంటెను గుఱ్ఱముకంటెను కుందేలుకంటెను అధికవేగముతో పరుగెత్తఁగలదు. అయినను కుందేలు మిక్కిలి చిన్నదగుటచేత జోడంగి మహావేగముతో తఱుముకొనివచ్చుచున్నప్పుడు తటుక్కున ప్రక్కకు మరలి కుక్క పెద్దపెద్ద యంగలువేసి యురువడిచేత ముందుకుపోయి మరలులోపల



తప్పించుకొని పోవుటగలదు. జోడంగిని సాధారణముగా కుందేటివేఁటయందుప

యోగింతురు. ఈకుక్క తనవేగమునకు తగినంత సాహసముకలదికాకపోవుటచేత దీనినెద్దు కుక్కలలోఁ గలిపి యీరెండు గుణములునుగల పిల్లలను దింపుదురు. ఇది కేవలదృష్టిచేతనే కానిపసిపట్టిపోయి వేటాడనేరదు.

ఈప్రక్కను చేయఁబడినకుక్క నీరాటకుక్కయనఁబడును. జలమునందధిక ప్రీతికలదగుటచేత దీనికీపేరు కలిగినది. ఇది మొట్టమొదట నమెరికాఖండములోని న్యూఫౌండు లాండు దేశమునుండి తీసికొని రాఁబడిన దగుటచేత దీనికి న్యూఫౌండులాండు కుక్కయనియు పేరు గలదు. ఇది బలమయిన పెద్దకుక్క యగుటచేత స్వదేశమునందు బండ్లు లాగుటమొదలైనపనుల నిమిత్తముపయోగింపఁబడును. ఉప్పునీటిలోఁ గాని తియ్యనీటిలోఁ గాని పడి యీఁదులాడుచు కొట్టుకొనుచున్నప్పుడు దీనికెంతో సంతోషము. ఇది నీటిలో



మునిఁగిచాలసేపుండును; నీటిలోపడవేసి యజమానుఁడు తెమ్మన్నవస్తువును నిమిషములో తెచ్చును. ఈకుక్కలు నీటిలో మునిఁగి నీళ్ళుత్రాగి యీఁదలేక గుటకలు వేయుచు కొట్టుకొనుచున్న మనుష్యులప్రాణము లనేకములు కాపాడినవి. ఇవి మునిఁగి పోయెడుమనుష్యుని బుజములవద్దఁగాని మెడవద్దఁగాని పట్టుకొని తలనీటిపయినుండు నట్లుచేసి యొడ్డునకుఁ దీసికొనివచ్చును. ఈజాతికుక్కలకు తమ యజమానులయందు మాత్రమేకాక మనుష్యజాతిమీఁద నెల్లను ప్రేమకలదు. కాఁబట్టి యివి తా మదివర కెన్నఁడును జూడనిమనుష్యునినైనను కష్టములోనున్నప్పుడు తమ యజమానుని యాజ్ఞయక్కఱలేకయే సర్వవిధముల తోడుచూపి కాపాడును.

మరపుకుక్కయని యిటువంటిదే యింకొక పెద్దజాతి కుక్క యూరపుఖండమం

నందుఁగలదు. దీనినే సెంటుబర్నార్డుకుక్కయందురు. ఈకుక్కలు మిక్కిలి చలిదేశములో పుట్టిపెరిగినవయి మంచులో తిరుగుట కలవాటుపడి మంచువానలచేత దారితప్పినట్టిగాని మార్గాయాసముచేత సొమ్మసిల్లిపడి మంచులోపూడినట్టిగాని మార్గస్థులను వెదకి రక్షించుటయందు మిక్కిలి ప్రసిద్ధికెక్కినవి. సెంటుబెర్నార్డు మఠముతోఁ జేరిన క్రైస్తవసన్యాసులు వీనినిపెంచి గాలివానలు పట్టినప్పు డెల్లను శ్లాఘనీయమయిన యీపనికిఁ బంపుచుందురు. అప్పు డివి యపాయకరములైన స్థలములనుండెల్లను తిరిగి మనుష్యుఁడు పూర్ణముగా మంచులోఁ బూడిపోయియున్నను అత్యుత్కృతమయిన తమవాసనాశక్తివలన పనిపట్టి తెలిసికొని యపాయసూచకముగా పర్వతగుహలు మాఱుమ్రోయునట్లు మొఱుగుచు శవప్రాయుఁడయి పడియున్నవాని మీఁది మంచంతయు కాళ్ళతోఁ గోకివేసి యాభాగ్యహీనునిఁ బయికితీయును. కుక్కల కూఁతవినఁబడఁగానే మార్గస్థుఁ డెవ్వఁడో ప్రాణాపాయదశలో నున్నాఁడని తెలిసికొని యాసన్యాసులు వెంటనే బయలుదేఱిపోయి తగినతోడ్పాటును జూపి యనన్యగతికుఁడయిన యాపాంథుని ప్రాణమురక్షింతురు. ఈసన్యాసులు విపన్నజనరక్షణార్థముగా తమకుక్కలను బంపునప్పుడు మార్గస్థులకు పెట్టచేయుటకుఁ దగినపదార్థములను వానిమెడకుఁగట్టి పంపుటయుఁ గలదు. అగతికులయి మంచులో మునిఁగి చావవలసినమార్గస్థులనేకు లీప్రకారముగా ప్రతిసంవత్సరమును ఈకుక్కలమూలమున బ్రదుకుదురు.

జాగిలపువేఁటకుక్కలలోఁ జేరినది నెత్తురుజాగిలమనఁబడుకుక్కయొకటి గలదు. రక్తమునందధికప్రీతికలదగుటచేత దీనికీపేరుకలిగినది. ఇదిగాయపడిన లేడి మొదలయిన జంతువులను మహారణ్యములో నెన్నియిఱుకు సందులలో నెన్నివంపులు తిరిగిపాఱిపోయినను నెత్తురుబట్టి జాడతీసిపట్టుకొనఁగలదు. దీనికి ఘ్రాణేంద్రియము బహుసూక్ష్మమయినదగుటచేత దీనితో సమానముగా పనిపట్టఁగల జంతువు మఱియొకటి లేదు. పూర్వకాలమునందు దొంగలను పాఱిపోయిన సేవకులను పట్టుకొనుటయందు దీని నుపయోగించు వాడుకయుండెను. పాఱిపోయినవాని బట్టయొకటి వాసనచూపినపక్షమున పాఱిపోయినవాఁడు తనకంటె జాముసేపు ముందుగా బయలుదేఱినను నేలవాసనచూచుచు నూఱులకొలఁది యడుగుజాడలలో వాని యడుగు జాడ తెలిసికొని యెంతదూరమునైనఁబోయి వానిని తప్పక పట్టుకొనును. నీటియందు వాసన నిలువదు కాఁబట్టి పాఱిపోయినవాఁడు ప్రవాహజలములో దిగి కొంతదూరమునడిచి తప్పించుకొనిపోయినప్పుడుమాత్ర మీకుక్క యట్టిమనుష్యుని



పట్టుకొనుటకు శక్తి లేఁదగును. ఈ జాతికుక్కలకు కోపమధికమగుటచేత యజమానులు తప్ప నితరులు దీనిజోలికి పోరాదు. రక్తమునందు నెత్తురుజాగిలమునకధిక ప్రీతియగుటచేత నిదియొక జంతువును వేటాడినప్పుడు దానిరక్త మాంసములతో ముందుగా తాను తృప్తి నొందునవఱకును యజమానుని నైనను దఱిఁ జేరనియ్యదు. ఈ నెత్తురు జాగిలము యొక్క తల ఈ ప్రక్క పటమునందుఁ జూపఁబడి యున్నది.

ఈజాతిలోఁ జేరిన కుక్కలు తాము వేటాడు వివిధజంతువులనుబట్టి నక్కల జాగిలము మొదలయిన వివిధనామములతో వ్యవహరింపఁబడుచున్నవి. ఇవి మిక్కిలి వేగముగా బహుదూరము పరుగెత్తఁగలవు. వేఁడిజాగిలమొకటి యొకదుప్పినితఱుము కొని యొకప్పుడేఁ బదిమైళ్ళదూరము పరుగెత్తినది. పూర్వమొకప్పుడు పందెపు



గుఱ్ఱములతో నీజాతికుక్కలను పరుగెత్తించినప్పుడు వానిలో నొకకుక్క రెండు క్రోసుల దూరమెనిమిది నిమిషములలోఁ బరుగెత్తినది. పందెపుగుఱ్ఱములలో మిక్కిలి వేగముగలది మాత్రమీకుక్కకంటె నర్ధనిమిషము ముందుగా గమ్యస్థానము చేరినది. ఈ ప్రక్కపటములోఁ జూపఁబడినది నక్కల బెదరింపుగాఁడనఁబడును.

[సశేషము.]

కం. వీరేశలింగము.

ప్రకటన.

ఈపుస్తకముల విక్రయమువలన వచ్చెడుసొమ్మంతయు గడచిన మూడుసంవత్సరములనుండియు రాజమహేంద్రవరమున జనుల యుపయోగమునిమిత్తము క్రొత్తగాకట్టఁబడిన పట్టణమందిరము (టౌనుహాలు) నిమిత్త మిచ్చివేయఁబడుచున్నది. ఆమందిరమును కట్టించుటకై యించుమించుగా రెండువేలరూపాయలు ఋణముకూడ అయినది. ఈఋణము తీరువఱకును ఈపుస్తకముల అమ్మకమువలన వచ్చెడియాదాయమంతయు ఇచ్చివేయఁబడును. ఈపుస్తకముల పట్టికనుదయచేసిమీరు మీమిత్రులకును పరిచితులకును చూపుఁడు.

రాజమహేంద్రవరము }
మార్చి నెల 1893. } కందుకూరి-వీరేశలింగము.

రాజమహేంద్రవరములోని శ్రీ వివేకవర్ధనీ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు, అంచెకూలితో

	రు-అ-పై.
నీతిచంద్రిక, విగ్రహము. (హితోపదేశము ననుసరించి కఠినశైలిని వ్రాయఁబడిన వచనకావ్యము.)	౧- ౨-౦
నీతిచంద్రిక, సంధి. (విగ్రహముయొక్క తరువాతిభాగమయిన వచనకావ్యము.)	౦- ౬-౬
సత్యరాజాపూర్వదేశయాత్రలు, మొదటిభాగము. ...	౦- ౬-౬
అభిజ్ఞానశాకుంతలము. (కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) ...	౦-౧౩-౦
రత్నావళి. (శ్రీహర్షదేవవిరచితమైన సంస్కృతనాటకమునకు తెలుఁగు)	౦- ౬-౬
మాళవికాగ్నిమిత్రము. (కాళిదాసప్రణీతమైన నాటకమునకు తెలుఁగు.)	౦- ౬-౬
ప్రబోధచంద్రోదయము. (కృష్ణమిశ్ర విరచిత సంస్కృతనాటకమునకు తెలుఁగు.)	౦- ౫-౬
రాగమంజరి. (ఇంగ్లీషుననుసరించి తెలిఁగింపఁబడిన వింతయైన నాటకము.)	౦- ౫-౬
ప్రహ్లాదనాటకము. (భక్తిప్రధానమయిన వచనరూపనాటకము) ...	౦- ౪-౬
చమత్కారరత్నావళి నాటకము.	౦- ౪-౬

బ్రాహ్మవివాహము. (అతిబాల్యవివాహమువలని నష్టములను దెలుపు నాటకము.) ...	రు-అ-పై. ౦- ౩-౬
వ్యవహారధర్మబోధిని. (న్యాయసభలలోని యక్రమములను బోధించు నాటకము.) ...	౦- ౩-౬
కౌతుకవర్ధని. (హాస్యప్రధానమయిన చిన్ననాటకము.)	౦- ౨-౦
హాస్యసంజీవని, రెండవభాగము. (వివేకవర్ధనిలోనుండి తీసి ప్రకటించిన హాస్యసంభాషణలు.)	౦- ౪-౬
తిర్యగ్విద్వన్మహాసభ. (బొమ్మలతోనున్న హాస్యసంభాషణ.) ...	౦- ౨-౬
వెనీసువర్తకచరిత్రము. (షేక్స్పియర్ నాటకమునుండి ద్విపదకావ్యముగా రచియించిన ప్రథమద్వితీయాంకములు.)	౦- ౪-౬

ఇంగ్లీషుప్రహసనముల ననుసరించి వ్రాయఁబడిన వింతలయిన హాస్య నాటకములు.

౧ అపూర్వబ్రహ్మచర్యప్రహసనము.	౦- ౨-౬
౨ విచిత్రవివాహప్రహసనము.	౦- ౨-౬
౩ మహాబధిరప్రహసనము.	౦- ౨-౬
౪ పునర్వివాహ ప్రహసనము.	౦- ౨-౬
౫ బలాత్కారగానవినోదప్రహసనము.	౦- ౨-౬
౬ కలహప్రియా ప్రహసనము.	౦- ౨-౬
౭ మహామహోపాధ్యాయ ప్రహసనము.	౦- ౨-౬
౮ యోగనిద్రా ప్రహసనము.	౦- ౨-౬
౯ మహావంచక ప్రహసనము.	౦- ౨-౬
౧౦ అసహాయశూరప్రహసనము.	౦- ౨-౬
అభాగ్యోపాఖ్యానము. (పద్యరూపమునను న్న హాస్యప్రబంధము.) ...	౦- ౨-౬
శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన నైషధము. (అచ్చతెలుఁగు నలచరిత్ర పద్యకావ్యము) ...	౦- ౪-౬
రసికజనమనోరంజనము. (అపరూపమయిన అచ్చతెలుఁగు శృంగార ప్రబంధము.) ...	౦- ౪-౬
కవిరాజమనోరంజనము. (పురూరవశ్చరిత్రము. వింతయయిన శృంగారప్రబంధము.) ...	౦- ౯-౦
మొల్లరామాయణము.	౦-౧౧-౦
పథికవిలాసము.	౦- ౪-౬

రు-ఆ-పై.

జా౯ గిల్బ౯ శేటగీతములు. ౦- ౧-౬

నీతిదీపిక. (బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము.) ... ౦- ౨-౬

స్త్రీనీతిదీపిక. (బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము.) ౦- ౨-౬

చంద్రమతీచరిత్ర. (స్త్రీలకుమిక్కిలియుపయుక్తమైన నీతిబోధకపుస్తకము) ౦- ౪-౬

సత్యవతీచరిత్రము. (స్త్రీలకు ఉపయుక్తమగు కల్పితకథ.) ... ౦- ౪-౬

సత్యసంజీవని. (స్త్రీలకుపయోగించెడి నీతిబోధకమగుకథ.) ... ౦- ౪-౬

సత్యాద్రౌపదీసంవాదము, మాతృపూజ & పితృపూజ. ... ౦- ౧-౬

సంగ్రహవ్యాకరణము. (పరీక్షలకుపయోగించు సులభమయిన తెలుఁగు వ్యాకరణము.) ౦- ౫-౬

ఈక్రిందిపుస్తకములు పదమూడును షేక్స్పియరను మహాకవియొక్క నాటక కథల ననుసరించి వ్రాయఁబడిన మనోహరములగు కథలు.

౧ చమత్కార రత్నావళి. ౦- ౨-౬
౨ కురంగేశ్వర వర్తకచరిత్రము. ౦- ౨-౬
౩ కళావతీపరిణయము. ౦- ౨-౬
౪ గయ్యాళిని సాదుచేయుట. ౦- ౨-౦
౫ రఘుదేవరాజీయము. ౦- ౩-౬
౬ చిత్రకేతుచరిత్రము. ౦- ౨-౦
౭ సుమిత్రచరిత్ర. ౦- ౨-౦
౮ దానకేసరివిలాసము. ౦- ౨-౦
౯ సతీమణీవిజయము. ౦- ౨-౦
౧౦ వైదర్భీవిలాసము. ౦- ౨-౬
౧౧ భానుమతీకళ్యాణము. ౦- ౨-౬
౧౨ సరసజనమనోభిరామము ౦- ౨-౬
౧౩ కుమారద్వయ విలాసము ౦- ౨-౬

శారీరశాస్త్రసంగ్రహము. (వైద్యులకును జనసామాన్యమునకును గూడ మిక్కిలి యుపయుక్తమయి పటములతోఁ బ్రకటింపఁబడిన శరీరతత్వమును తెలుపు గ్రంథము.) ౧- ౧-౦

ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము. ౦-౧౧-౦

దేహారోగ్యధర్మబోధిని. (స్త్రీలకును పాఠశాలలకును అత్యంతోపయుక్తమయిన శరీరారోగ్యధర్మములను బోధించుపుస్తకము.) ౦- ౪-౬

ఉపన్యాసమంజరి. (మతవిషయకములును నీతివిషయకములునైన చిన్నయుపన్యాసములు గలది.) ౦-౬-౬

అథర్వణకారికలు. (తెలుఁగువ్యాకరణమునుగూర్చిన సంస్కృతశ్లోకములు.) ౦-౨-౬

ఆంధ్రతర్కసంగ్రహము. (అన్నంభట్టకృతమయిన తర్కసంగ్రహము తెలుఁగు.) ... ౦-౧-౬

కావ్యసంగ్రహము. ౦-౨-౦

ఈ క్రిందివి బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగము గారిచే నప్పుడప్పుడు చేయఁబడుచువచ్చిన యుపన్యాసములు.

౧ వేశ్యాకాంతలయుపన్యాసము. ౦-౨-౦
౨ అతిబాల్యవివాహము. ౦-౧-౬
౩ విగ్రహారాధనము. ౦-౨-౦
౪ ఐకమత్యము. ౦-౧-౬
౫ ఈశ్వరదత్తపుస్తకములు.... ... ... ౦-౨-౦
౬ దానములు. ౦-౧-౬
౭ స్త్రీపునర్వివాహచరిత్ర. ౦-౧-౬
౮ స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము.... ... ౦-౨-౬
౯ స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము. ... ౦-౨-౬
౧౦ స్త్రీపునర్వివాహవిషయక ద్వితీయవిజ్ఞాపనము. ... ౦-౨-౬
౧౧ స్త్రీపునర్వివాహశాస్త్రసంగ్రహము. ౦-౩-౬
౧౨ స్త్రీపునర్వివాహవ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు. ౦-౧-౬
౧౩ సకాయకష్టకర్మలు. ౦-౧-౬
౧౪ దేశీయమహాసభయు దానియుద్దేశములును. ... ౦-౪-౬
౧౫ జన్మాంతరము. ౦-౨-౬
౧౬ స్వయంకృషి. ౦-౨-౦
౧౭ ఈశ్వరోపాసనము. ౦-౨-౬
౧౮ శంకరాచార్యులు. ౦-౧-౬
౧౯ హిందూమతములు. ౦-౧-౬
౨౦ ప్రార్థన. ౦-౧-౬
౨౧ మానుషధర్మము. ౦-౨-౦

☞ పయిపుస్తకములు కావలసినవారు, గోదావరిజిల్లా, రాజమహేంద్రవరము శ్రీవివేకవర్ధనీ ముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసి, తెప్పించుకోవచ్చును.

రాజమహేంద్రవరములోని శ్రీ వివేకవర్ధనీ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

(ఈపుస్తకముల వెలలలో అంచెకూలియు చేరియుండదు.)

	రు. అ. పై.
నీతిచంద్రిక, విగ్రహము. (హితోపదేశము ననుసరించి కఠినశైలిని వ్రాయబడిన వచనకావ్యము.)	౧- ౨-౦
నీతిచంద్రిక, సంధి. (విగ్రహముయొక్క తరువాతిభాగమయిన వచనకావ్యము.)	౦- ౬-౬
సత్యరాజాపూర్వదేశయాత్రలు, మొదటిభాగము. ...	౦- ౬-౬
అభిజ్ఞానశాకుంతలము. (కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) ...	౦ ౧౩-౦
రత్నావళి. (శ్రీహర్షదేవ విరచితమైన సంస్కృతనాటకమునకు తెలుఁగు)	౦- ౬-౬
మాళవికాగ్నిమిత్రము. (కాళిదాసప్రణీతమైన నాటకమునకు తెలుఁగు)	౦- ౬-౬
ప్రబోధచంద్రోదయము. (కృష్ణమిశ్రవిరచిత సంస్కృతనాటకమునకు తెనుఁగు.)	౦- ౯-౬
రాగమంజరి (ఇంగ్లీషు ననుసరించి తెలిఁగింపఁబడిన వింతదైన నాటకము)	౦- ౯-౬
ప్రహ్లాదనాటకము. (భక్తిప్రధానమయిన వచనరూపనాటకము) ...	౦- ౮-౬
చమత్కారరత్నావళి నాటకము.	౦- ౮-౬
బాల్యవివాహము. (అతిబాల్యవివాహమువలని నష్టములను దెలుపు నాటకము.) ...	౦- ౩-౬
వ్యవహారధర్మబోధిని. (న్యాయసభలలోని యక్రమములను బోధించు నాటకము.) ...	౦- ౩-౬
కౌతుకవర్ధని. (హాస్యప్రధానమగు చిన్ననాటకము.) ...	౦- ౨-౦
*హాస్యసంజీవని మొదటిభాగము (వివేకవర్థనిలోను దీసి ప్రకటించిన హాస్యసంభాషణలు.)	౦- ౪-౬
హాస్యసంజీవని, రెండవభాగము (వివేకవర్థనిలోనుండి తీసి ప్రకటించిన హాస్యసంభాషణలు.)	౦- ౪-౬
స్వర్గస్వప్నమహాసభ. (బొమ్మలతోనున్న హాస్యసంభాషణ.) ...	౦- ౨-౬
వెనిసువర్తకచరిత్రము. (షేక్స్పియర్ నాటకమునుండి ద్విపదకావ్యముగా రచించిన ప్రథమద్వితీయాంకములు.)	౧- ౪-౬

ఇంగ్లీషు ప్రహసనముల ననుసరించి వ్రాయఁబడిన వింతలయిన

హాస్య నాటకములు. రు-అ-పై.

౧ అపూర్వబ్రహ్మచర్యప్రహసనము. ౦- ౨-౬
౨ విచిత్రవివాహప్రహసనము. ౦- ౨-౬
౩ మహాబధిరప్రహసనము. ౦- ౨-౬
౪ పునర్మరణ ప్రహసనము. ౦- ౨-౬
౫ బలాత్కారగానవినోదప్రహసనము. ౦- ౨-౬
౬ కలహప్రియా ప్రహసనము. ౦- ౨-౬
౭ మహామహోపాధ్యాయ ప్రహసనము. ౦- ౨-౬
౮ యోగనిద్రా ప్రహసనము. ౦- ౨-౬
౯ మహావంచక ప్రహసనము. ౦- ౨-౬
౧౦ అసహాయశూర ప్రహసనము. ౦- ౨-౬

అభాగ్యోపాఖ్యానము. (పద్యరూపమున నున్న హాస్యప్రబంధము.) ... ౦- ౨-౬

శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన నైషధము. (అచ్చతెలుఁగు నలచరిత్ర పద్యకావ్యము.)... ౦- ౪-౬

రసికజనమనోరంజనము. (అపరూపమయిన అచ్చతెలుఁగు శృంగార ప్రబంధము.)... ౦- ౪-౬

కవిరాజమనోరంజనము. (పురూరవశ్చరిత్రము. వింతయయిన శృంగార ప్రబంధము.) ... ౦- ౯-౦

మొల్ల రామాయణము. ౦-౧౧-౦

పక్షికవిలాసము. ౦- ౪-౬

జాగిప్పిశ శతగీతములు. ౦-౧-౬

నీతిదీపిక. (బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము.) ... ౦-౨-౬

స్త్రీనీతిదీపిక. (బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము.)...౦- ౨-౬

చంద్రమతీచరిత్ర.(స్త్రీలకు మిక్కిలి యుపయుక్తమైన నీతిబోధకపుస్తకము) ౦- ౪-౬

సత్యవతీచరిత్రము. స్త్రీలకు ఉపయుక్తమయిన కల్పితకథ. ... ౦- ౪-౬

సత్యసంజీవని.(స్త్రీల కుపయోగించెడి నీతిబోధకమయిన కథ.) ... ౦- ౪-౬

*సత్యాద్రౌపదీసంవాదము, మాతృపూజ & పితృపూజ. ... ౦- ౧-౬

సంగ్రహవ్యాకరణము. (పరీక్షలకుపయోగించు సులభమయిన తెలుఁగు వ్యాకరణము.) ౦- ౫-౬

ఈక్రిందిపుస్తకములు పదునాఱును షేక్స్పియరను మహాకవియొక్క నాటక కథల ననుసరించి వ్రాయఁబడిన మనోహరములయినకథలు.

		రు-అ-పై.
౧	చమత్కార రత్నావళి.	౧- ౨-౬
౨	కురంగేశ్వరవర్తకచరిత్రము.	౦- ౨-౬
౩	కళావతీపరిణయము.	౦- ౨-౬
౪	గయ్యాళిని సాధుచేయుట.	౦- ౨-౦
౫	రఘుదేవరాజీయము.	౦- ౩-౬
౬	చిత్రకేతుచరిత్రము.	౦- ౨-౦
౭	సుమిత్రచరిత్రము.	౦- ౨-౦
౮	దానకేసరివిలాసము.	౦- ౨-౦
౯	సలీమణీవిజయము.	౦- ౨-౦
౧౦	వైదర్భీవిలాసము.	౦- ౨-౬
౧౧	*భానుమతీకల్యాణము.	౧- ౨-౬
౧౨	*సరసజనమనోభిరామము.	౦- ౨-౬
౧౩	*కుమారద్వయవిలాసము.	౦- ౨-౬

శారీరశాస్త్రసంగ్రహము. (వైద్యులకును జనసామాన్యమునకును గూడ మిక్కిలి యుపయుక్తమయి పటములతోఁ బ్రకటింపఁబడిన శరీరతత్త్వమును దెలుపుగ్రంథము.) ౧- ౧-౦

ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము. ... ౦-౧౧-౦

దేహారోగ్యధర్మబోధిని. (స్త్రీలకును పాఠశాలలకును అత్యంతోపయుక్తమయిన శరీరారోగ్యధర్మములను బోధించుపుస్తకము.) ౦- ౪-౬

ఉపన్యాసమంజరి. (మతవిషయకములును నీతివిషయకములును నైన చిన్నయుపన్యాసములు గలది.) ౦- ౬-౬

అథర్వణకారికలు. (తెలుఁగువ్యాకరణమును గూర్చిన సంస్కృతశ్లోకములు.) ౦- ౨-౬

ఆంధ్రతర్కసంగ్రహము. (అన్నంభట్టకృతమయిన తర్కసంగ్రహము తెలుఁగు) ౦- ౧-౬

కావ్యసంగ్రహము. ౦- ౨-౦